17 వసంతాలు
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 22 ఏప్రిల్ 2024 | పేజీలు 8

అత్యంత వైభవంగా

# శ్రీవారి వసంతోత్సవాలు ప్రారంభం



**తిరుమల మేజర్ న్యూస్....**
తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు ఆదివారం శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. వసంత ఋతువులో శ్రీమలయప్ప స్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఎండ వేడి నుండి స్వామివారు ఉపశమనం పొందేందుకు జరిపే ఉత్సవం కావడంతో దీన్ని ఉపశమనోత్సవం అని కూడా అంటారు. ఈ ఉత్సవంలో సుగంధాన్ని వెదజల్లే పుష్పాలతోపాటు పలురకాల మధురఫలాలను స్వామివారికి నివేదిస్తారు.

మిగతా 2లో

## బీఫామ్ అందుకున్న గురజాల జగన్‌మోహన్




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా చిత్తూరు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ బీఫామ్ ను అందుకున్నారు. ఈ మేరకు ఆదివారం ఉండవల్లి లోని చంద్రబాబు నాయుడు నివాసంలో బీఫామ్ లను చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్, ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాదరావు చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందజేశారు. బీఫామ్ లు అందుకున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల చేత చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు.

# సీమలో బలిజలకు వైసీపీ మొండి చెయ్యి

### కూటమి అభ్యర్థుల గెలుపులో బలిజలు కీలకపాత్ర పోషించాలి

### తిరుపతిలో జనసేన, బిజేపి జెండాలు ఎగరడం ఖాయం : బలిజల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**
ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపులో బలిజలు కీలకపాత్ర పోషించాలనిఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయలసీమలో అత్యధికంగా ఉన్న బలిజలకు ఒక్క సీటు కూడా కేటాయించకుండా మొండి చెయ్యి చూపి అవమానపరిచిన వైసీపీని రామన్న ఎన్నికలలో బలిజల ఐక్యతతో సాగనంపాలని కోరారు. ఆదివారం తిరుపతి రూరల్ పరిధిలోని ఓ ప్రైవేటు స్కూలులో బలిజ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎన్డీఏ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, పార్లమెంట్ సభ్యులు వరప్రసాద్ లను సభ్యులకు బాస్ అధ్యక్షులు మఠం సురేస్ బాబు సభకు పరిచయం చేశారు. తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమలో ఒక్క టిక్కెట్ కూడా బలిజలకు ఇవ్వకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవమానించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం బలిజ భవన్ లకు స్థలం కేటాయింపుతో పాటు నిధులు కేటాయించినా ఒక్క ఇటుక కూడా పేర్చలేదని విమర్శించారు. తిరుపతిలో బలిజ భవన్ కు కేటాయించిన స్థలంలో ఐదు సెంట్లు ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పిఏ ఆక్రమించాడని ఆరోపించారు.

మిగతా 2లో

టీడీపీకి మద్దతుగా

## ప్రవాసాంధ్రుల సైకిల్ ర్యాలీ



వివరాలు 5 లో

ప్రజల మన్ననలు పొందిన

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్



వివరాలు 8 లో

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీద

## బీఫామ్ అందుకున్న డాక్టర్ ముత్తిరేవుల సునీల్ కుమార్



**బంగారుపాలెం మేజర్ న్యూస్**
ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు శ్రీ పివి మిథున్ రెడ్డి చేతులమీదుగా మన పూతలపట్టు గౌరవనీయులు శాసనసభ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ బి ఫారంఅందుకోవడం జరిగింది నన్ను నమ్మి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి తనయుడు మిథున్ రెడ్డి కి పూతలపట్టు నియోజకవర్గం పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు

ప్రతి ఓటరు

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



### అవగాహన, స్కూటర్ ర్యాలీలో

### కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పిలుపు

**తిరుపతి, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో స్వీప్ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఓటర్లను చైతన్యపరిచే విధంగా పలు కార్యక్రమాలు చేపట్టి మే13 పోలింగ్ రోజున ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా నిష్పాక్షికంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించి ఓటింగ్ శాతం పెరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం ఉదయం స్థానిక తిరుపతి ఎంఆర్ పల్లి సర్కిల్ నుండి లక్ష్మీపురం సర్కిల్ వరకు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ తిరుపతి మున్సిపల్ కమిషనర్

మిగతా 2లో

అక్రమ వసూళ్లు అరికట్టండి మహాప్రభో..

# ప్రజల విన్నపాలు వినేదెవ్వరు..

**పాకాల, మేజర్ న్యూస్**
ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన క్రియాశీలక శాఖ అయిన పాకాల సబ్ రిజిస్టర్ కార్యాలయం పాపాల పుట్ట.. లంచాల మూట.. కు కేరాఫ్ గా మారిందన్న ఆరోపణలు ప్రజల వాదనలుగా బాధితుల ఆవేదనలుగా వినిపిస్తున్నాయి

మిగతా 2లో



# సంక్షేమం.. అభివృద్ధిని చూసి ఓటు వేయండి...



### రాబోయేది మళ్లీ జగన్ ప్రభుత్వమే...జగనన్న ముఖ్యమంత్రి అయితే పేదరికం పోతుంది..
### రామచంద్రపురం ఎన్నికల ప్రచారంలో నల్లందు సుధాకర్ రెడ్డి,,

**రామచంద్రపురం,మేజర్ న్యూస్** ...రామచంద్రాపురం మండలంవైసిపి నాయకుల ఎన్నికలోని ల ప్రచారంలో ప్రతి ఇంటి దగ్గర ఆదరణ మరువలేనిదని మండల వైసీపీ కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కమ్మపల్లి పంచాయతీలో పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం ఆ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ కరపత్రాలను పంచి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎద్దల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ప్రతి కుటుంబం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒక పెద్ద కొడుకులా భావించి ప్రతి అంశంలో అండగా నిలిచారని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తామని ప్రజాబావా అంకిత భావంతో పనిచేస్తామని భరోసా ప్రజలకు కల్పించారు. వల్లేటిభాను కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటా ఆదరణ చూస్తూ ఉంటే ఈ ఎన్నికలలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎద్దుల రాజేష్, స్థానిక వైసిపి నాయకుడు మహి రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాని, నెల్లూరు డివిజన్ అధ్యక్షుడు ముత్యాల భాస్కర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నెల్లేపల్లి వెంకటేష్, జ్యోతి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

అదితి సింగ్ తో కలిసి మునిసిపల్ శాఖ వారు జి ల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన స్వీప్ కార్యక్రమ ంలో పాల్గొని ప్రజలు, విద్యార్థులు, అధికారులు, తదితరులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించి అక్కడే ఏ ర్పాటు చేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై తమ అ మూల్యమైన సందేశం ప్రజాస్వామ్య పండుగలో మనం అందరం పాల్గొందాం, స్వేచ్ఛా పారదర్శక, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలుపుతూ సంతకాలు చేశారు. అనంతరం సెల్ఫీ బూత్ పాయింట్ నందు ఫోటో దిగి అనంతరం బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాల నిర్వ హణ ఒక ప్రణాళిక ఏర్పాటుతో జిల్లా, నియో జ వర్గ, బూత్ స్థాయిలో ఓటర్లను చైతన్యపరిచేందుకు పలు కార్యక్రమాలు చేపట్టామని, అందులో భా గంగా నేడు తిరుపతి పట్టణంలో మున్సిపల్ శాఖ వారు స్వీప్ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం మే 13 వ తారీకున జరిగే పోలింగ్ రోజున ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గతంలో 2019 సాధా రణ ఎన్నికలలో, బై ఎలక్షన్ లలో పోల్ అయిన ఓటింగ్ శాతానికి మించి మన జిల్లాలో ఈ సార్వత్రిక ఎన్నికల్లో 90 నుండి 95 శాతం ఓటి ంగ్ జరిగేలా అన్ని రకాల చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరు తమ ఓటు హ క్కును తప్పక వినియోగించుకోవాలని కోరారు. ప్ర జలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఎ థికల్ ఓటింగ్ వేయాలని కోరారు. 85 సం.ల పై బడి పోలింగ్ కేంద్రాలకు రాలేని వారికి హెూం ఓటింగ్, అబ్సెంటీ ఓటర్లు,పిడబ్ల్యుడి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని, అలాగే పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన వీల్ చైర్స్, త్రాగు నీటి వసతి, విద్యుత్ ఏర్పాటు, షేడ్, ర్యాంపు తదితరాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షికంగా పారదర్శకంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకో వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి మురళీకృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ అమరయ్య, డిప్యూటీ కమిషనర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

### అక్రమ వసూళ్లు అరికట్టండి మహాప్రభో..
## ప్రజల విన్నపాలు వినేదెవ్వరు...

. ఇక్కడ ఏ పని జరగాలన్న చేతులు తడపాల్సిందే. అడిగినంత పైకం ఇవ్వకుంటే ఏ ఫైల్ లు ముందుకు కదలదన్నది పాకాల ప్రజలెరిగిన సత్యం. పని దినాల్లో కార్యాలయ టార్గెట్ మినిమం రూ లక్ష పైమాటే. వసూలు చేసిన మొత్తాన్ని టేబుల్ వారీగా బట్వాడా చేయడంలో మాత్రం ఈ కార్యాలయ అధికారుల సిబ్బంది నిజాయితీ ముక్కున వేలేసుకొనేలా చేస్తుంది. లంచవతారాలుగా ప్రజలను పీక్కుతింటున్న ఇక్కడి అధికారులు సిబ్బందిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని... అక్రమ వసూళ్లు అరికట్టండి మహాప్రభో అని వేడుకుంటున్న.. ప్రజల విన్నపాలు వినేదేవరు. అవినీతి అధికారులపై కొరడా ఝులిపించేదేవరు.. ఇప్పుడు ఇదే పాకాల ప్రజలను పీడిస్తున్న ప్రశ్న.లి ఇక్కడ జరుగుతున్న వ్యవహారం పూర్వ పరాల్లోకి వెళితే..జిల్లా ఉన్నత అధికార్లు పర్యవేక్షణ కారువైనందున పాకాల సబ్ రిజిస్ట్రార్ స్టాంపులు కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ కు ఒక రోజుకు డ్యాకు మెంట్లు ను బట్టి ఒక లక్ష నుంచి ఒక లక్ష 50 వేలు రూపాయలు వరకు అక్రమ ఆదాయం వసూళ్ళు చేస్తున్నట్లు సమాచారం .సబ్ రిజిస్ట్రార్ అండదండలతో జూనియర్ అసిస్టెంట్లు కార్యాలయానికి వచ్చే ప్రజల వద్ద ప్రభుత్వ నిర్ణీత రుసుము కన్నా 500 నుంచి1000 రూపాయలు వరకు అక్రమంగా వసూళ్ళు చేస్తున్నట్లు పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాకాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ గా ఎమ్.ఎస్. లక్ష్మీ నారాయణ,సీనియర్ అసిస్టెంట్ గా పెంచల కిషోర్,జూనియర్ ఆడిస్టెంట్లుగా రాణి, రేణుక, అరుణకుమార్,ఉదయ్ కిరణ్ లు విధులు నిర్వహిస్తున్నారు. పాకాల సబ్ రిజిస్ట్రార్ అఫిసు కు ఐరాల,పెనుమూరు,పులిచర్ల,వెదురుకుప్పం, పాకాల,పూతలపట్టు తదితర మండలాలు నుంచి ప్రతిరోజు వ్యాలు వేషన్స్ సర్టిఫికెట్లు, ఈసీలు,నకళ్ళు, ఆర్ హెచ్ కాపీలు,సర్చి రిపోర్టులు తదితర ధృవీకరణ పత్రాల కోసం వస్తుంటారు. పాకాల సబ్ రిజిస్ట్రార్ స్టాంపులు కార్యాలయం 1865 సంవత్సరం స్థాపించారు. సుమారు 15 0 సంవత్సరాలు చరిత్ర కిలిగిన పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మథర్ డ్యాకు మెంట్లు అందుబాటులో ఉంటాయి.అందుచేత ప్రతి రోజు ప్రజలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వివిధ డ్యాకు మెంట్లు కోసం ప్రతి రోజు తరలిరావడం అనువాయితిగా మారింది.కనీసం ఒకరోజుకు 30 నుంచి 50 మంది ప్రజలు రావడం గమనార్హం. డ్యాకు మెంట్ లు బట్టి 3 నుంచి 5 వేలు రూపాయలు వరకు సబ్ రిజిస్ట్రార్ వసూళ్ళు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కనీసం ఒక డ్యాకుమెంట్ కు 3 వేలు రూపాయల చొప్పున 30 మంది ప్రజలు వద్ద వసూళ్ళు చేసిన సుమారు ఒక లక్ష రూపాయలు వరకు అక్రమ సంపాదన సంపాది స్తున్నట్లు కార్యాలయ సిబ్బంది బహిరంగంగా చెపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రభుత్వ నిర్ణీత రుసుము, ఈసి ఒకటి కి రూ. 300,నకళ్ళు రూ. 250 , సిసర్చి రిపోర్ట్ లకు ఒకటికి రూ. 250 , వ్యాలు వేషన్ సర్టిఫికెట్లు కు ఎలాంటి రుసుము వసూళ్ళు చేయకూ డదు.ఉచితం. అయితే అందులోప్రధానంగా జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాణి ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని కొని ఇష్ట రాజ్యాంగ ఒక్కొక్క ధృవీకరణ పత్రం పై 500 నుంచి 1000 రూపాయలు వరకు ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నదని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడిగినంత అదనపు డబ్బులు ఇవ్వకుంటే సర్వర్ పనిచేయలేదు, సిబ్బంది కొరత అని ఏదో ఒక కొర్రీ పెట్టి ఫైళ్ళు పెండింగ్ పెట్టడం పాకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫిసులో మామూలైందని ప్రజలు విమర్శస్తున్నారు. ఇదివరకే అనేకసార్లు అక్రమ వసూళ్ళు చేస్తున్న జూనియర్ ఆసిస్టెంట్లు పై సబ్ రిజిస్ట్రార్ కు,జిల్లా రిజిస్ట్రార్ లకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేసిన ఫలితం లేదన్నారు. కావున ఇప్పటికైనా పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమవసూళ్ళు కు పాల్పడుతున్న సబ్ రిజిస్ట్రార్, జూనియర్ ఆసిస్టెంట్లు పై సమగ్రమైన విచారణ నిర్వహించి అక్రమ వసూళ్ళు ను అరికట్టి ప్రభుత్వ నిర్ణియత రుసుములు వసూళ్ళు చేసే విదంగా చర్యలు తీసుకోవలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌కు ఆఖరి అవకాశం

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు ఆ ఖరు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎ స్. షన్మోహన్ ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024 కి సంబంధించి ఎన్నికల విధులకు కేటాయించ బడ్డ అధికారులు, సిబ్బందికి జి ల్లాలో ఓటు హక్కు ఉన్నట్లయితే వారి ఓటు హక్కును వి నియోగించుకునేందుకు పూరిం చిన ఫారం -12 పోస్టల్ బ్యాలెట్‌ను ఈ నెల 23వ తేదీ లోపు హెచ్ ఓడి లు జిల్లా కలె క్టర్ కు అందజే యాల న్నారు. జిల్లాలో ఓటు హక్కు కలిగి ఎన్నికల విధులకు కేటాయిం చబ డిన అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వివరాలను సంబంధింత హెచ్‌ఓడి లు అందజేసే ందుకు ఈనెల 22 వరకు ఉన్న అవకాశాన్ని మరో రోజు పొడిగించి 23 వ తేదీ వరకు చేయ డం జరిగిందన్నారు. అత్యవ సర సేవలు అందించే విభా గాలకు చెందిన అధికా రు లు సిబ్బంది ఫారం 12-డి ని పూరించి అందజేయా లన్నారు.ఇతర జిల్లాలకు చెందిన అధికారులు, సిబ్బంది చిత్తూరు జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్నట్లైతే అటువంటి వారు ఫారం -12 అనెగ్జర్ 12 ఈ ను హెచ్ ఓ డి ల ద్వారా జిల్లా కలెక్టర్ వారికి సమర్పించాలన్నారు. ఏ అ ధికారి, సిబ్బంది నిర్ణీత సమయంలోపు జిల్లా కలెక్టర్ ద్వారా ఫారం -12,అనెగ్జర్ ఇని పూరించి సమర్పించని యెడల వారు వారి సొంత నియోజకవర్గాలకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కోవలసి ఉంటు ందని, అటువంటి వారికి చిత్తూరు జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయం ఉండదనన్నారు.

మొదటిపేజీతరువాయి....

## సీమలో బలిజలకు వైసీపీ మొండి చెయ్యి



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే బలిజ భవన్ నిర్మాణం చేపట్టి వెంటనే పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ను బలపరుస్తూ తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థినైన తనను గాజు గ్లాసుపై ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. తిరుపతి పార్లమెంట్ కు కమలం గుర్తుపై ఓటేసి వరప్రసాద్ ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బలిజ సామాజికవర్గం అతి పెద్ద సామాజికవర్గంగా ఉన్నా పదువుల కేటాయింపులో వివక్షకు గురవుతోందని తిరుపతి పార్లమెంట్ బిజేపి అభ్యర్థి వరప్రసాద్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రెడ్డి సామాజికవర్గంకు తప్ప ఎవరికి ప్రాధ్యత దక్కలేదని చెప్పారు. బలిజ సామాజికవర్గం ఐక్యంగా నిలిచి ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో సినీ నిర్మాత ఏఎం రత్నం, జనసేన ప్రధానకార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, దాసరి రాము, వూకా విజయ్ కుమార్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జేబి శ్రీనివాస్, క్రికెట్ విజయ్, సరితా నాగరాజు, డాక్టర్ కరుణానిధి, కంచి ప్రకాష్, ముక్కు సత్యవంతుడు, సామంచి శ్రీనివాస్, ఆరణి పురుషోత్తం, సోమల సురేష్ తిరుపతిలోని బలిజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీవారి వసంతోత్సవాలు ప్రారంభం



ఈ వేడుకల కోసం ఆకర్షణీయంగా మండపాన్ని రూపొందించారు. అలాగే పలురకాల జంతువులు, చెట్ల ప్రతిరూపాలతో సప్తగిరులను తలపించేలా ఈ మండపాన్ని తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామి వారు నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వసంత మండపానికి వేంచేపు చేశారు. ఉదయం ఆస్థానం చేపట్టారు. వసంతోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు శ్రీ భూ సమేత మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా క్షీర(పాలు), దధి(పెరుగు), మది(తేనె), నారికేళం(కొబ్బరినీళ్లు), హరిద్రోదకం(పసుపు), గంధోదకం(గంధం)తో స్నపనం నిర్వహించారు. వీటితో శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను వైఖనసాగమోక్తంగా చేపట్టారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయల్దేరి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు.



# జిల్లాలో కలెక్టర్ సుడిగాలి పర్యటనలు



**తిరుపతి, మేజర్ న్యూస్:**తిరుపతి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తిరుపతి తిరుపతి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. దీనిలో భాగంగా ఆదివారం నారాయణవనం మండలం, సత్యవేడు నియోజకవర్గంలో కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పలు నియోజక వర్గాల్లోని పోలింగ్ కేంద్రాలను, ఇంటీరిం స్ట్రాంగ్ రూం లను, పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ తదితర ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలించారు.సత్యవేడు నియోజక వర్గంలోని నారాయణవనం మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ స్టేషన్లు 141, 142, 143 లను పరిశీలించి సెక్టార్ అధికారులు, బిఎల్వో లతో మాట్లాడుతూ సదరు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పోలీస్ బందోబస్తు సక్రమంగా ఉండాలని, పోలింగ్ కేంద్రంలో నీడ ఏర్పాటుకు షామియానా ఏర్పాటు ఉండాలని, ర్యాంపు తదితరాలను పరిశీలించారు. పోస్టు నుండి రిటర్న్ అయిన పెండింగ్ ఎపిక్ కార్డులు అన్నిటినీ సంబంధిత ఓటర్లకు బిఎల్వో ల ద్వారా అందచేయాలని సూచించారు. క్లెయిమ్స్ పెండింగ్ పై దృష్టి పెట్టి ఈ నెల 25 నాటికి పూర్తి కావాలని, ఎ ఎస్ డి లిస్ట్ పక్కాగా తయారు కావాలని, హెూం ఓటింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్, ఏర్పాటు, కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని ఈఆర్ఓ తెలిపారు. సెక్టరల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ కు విధులు కేటాయించబడిన సిబ్బందికి కనీస వసతులు ఏర్పాటు కల్పించాలని సెక్టరల్ అధికారులు, బిఎల్వో లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు ఈఆర్ఓ నరసింహులు, నారాయణ వనం తహశీల్దార్ శంకర్ రావు సెక్టరల్ అధికారులు, బిఎల్వోలు అధికారులు పాల్గొన్నారు.

## భీఫామ్ అందుకున్న "పులివర్తి నాని"

### చంద్రగిరి గెలుపును కానుకగా ఇస్తామని హామీ




**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని బీఫామ్ ను అందుకున్నారు. విజయవాడలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పులివర్తి నాని బీఫామ్ ను అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. అందరి సహకారం, సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో చంద్రగిరి కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. 20 ఏళ్లు కల సాకారం చేసి, గెలుపును కానుకగా ఇస్తామని పులివర్తి నాని ధీమా వ్యక్తం చేశారు.ది

## రాష్ట్ర వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మేజర్ పంచాయతీ రాజా వీధిలో కాపురం ఉన్న షణ్ముగం మొదలియార్ మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు సరస్వతి మాట్లాడుతూ వృద్ధాశ్రమం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 500 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం



**రామకుప్పం, మేజర్‌న్యూస్:**రామకుప్పం మండల పరిధిలోని కొర్నాల కొండ తండా, అడ్డగట్ట తాండ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం రామకుప్పం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. నాటుసారా బట్టిలతో పాటు నాటుసారా కోసం ఉపయోగించే వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు 500 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. నాటుసారా తయారీ విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై హెచ్చరించారు

## వైసీపీ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు అన్యాయం

### రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం జాయింట్ సెక్రెటరీ మండ్యం శ్రీనివాసులు ఆవేదన



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణు లకు అన్యాయం జరిగిందని రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం జాయింట్ సెక్రెటరీ మండ్యం శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నాయి బ్రాహ్మణ సోదర సోదరీమణులారా ఒక్కసారి ఆలోచించండి బీసీల్లోని వెనుకబడ్డ మనల్ని వైసిపి ప్రభుత్వం మరింత కిందకు తొక్కడం జరిగిందన్నారు. చేదోడు అనే పథకం ద్వారా రూ .10 వేలు ఇస్తామని ప్రకటించి కేవలం షాపుల యజమానులకు మాత్రమే అమలు పరచడం ఏమిటని ప్రశ్నించారు. దీన్ని బట్టి చూస్తే వైసిపి ప్రభుత్వం యొక్క ఆలోచన యజమాని యజమానిగా ఉండాలి అని కూలివాడు కూలివాడు గానే ఉండాలే తప్ప యజమాని కాకూడదు అన్న ధోరణి గా వ్యవహరించిందన్నారు. అలాగే 150 యూనిట్లు కరెంటును సెలూన్ షాపులకు ఉచితంగా ఇస్తానని చెప్పి అమలు చేసిన దాఖలాల లేవన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు వస్తున్నటువంటి బీసీ కార్పొరేషన్ నిధులు ఏమయ్యాయో కూడా తెలియ రావడంలేదని బాధపడ్డారు. నాయి బ్రాహ్మణులు అభివృద్ధి చెందాలన్నా మన బ్రతుకుల్లో వెలుగులు రావాలన్నా కూటమి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థి ఆరని శ్రీనివాసులుని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు.

## నువ్వు పెద్ద అవినీతి పరుడివి...శ్రీకాళహస్తి టీడీపీ నాయకులు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు,శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి అంటేనే శ్రీకాళహస్తి గుర్తుకు వస్తుందని, అదే మధుసూదన్ రెడ్డి అంటే అవినీతి గుర్తుకు వస్తుందని తెలిపారు, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మిన్నల్ రవి మాట్లాడుతూ బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తి మున్సిపాలిటీని నాశనం చేసారని, కనీసం చెత్త ఎత్తే దిక్కు కూడా లేదని విమర్శించారు, మీ అనుచరులు హేమంత్ రెడ్డి నువ్వు చేసిన మద్యం అమ్మడం ద్వారా 5 కోట్లు కోటేసినట్లు చెప్పారని చెప్పారు, సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు, టిసిఎల్ డిస్కాన్ మరెన్నో కంపెనీలను తెచ్చి యువత కి ఉపాధి కల్పించారాని తెలిపారు. సీనియర్ నాయకులు తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గోపాలకృష్ణ రెడ్డిని విమర్శించే స్థాయి మధు కి లేదని ఏదో ఒక అదృష్టంతో గెలిచి ప్రజల రక్తం తాగుతున్నారని విమర్శించారు, పార్లమెంట్ ఎస్టి సెల్ అధ్యక్షులు సుబ్బయ్య మాట్లాడుతూ ఈ మధుసూదన్ రెడ్డికి బొజ్జల కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదని, ఎస్సీ ఎస్టీలను లను హింసించిన ఘనత ఒక్క మధుసూదన్ రెడ్డి కే దక్కిందని తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దసరదాచారి మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డి ఒక కబ్జా దారుడని, అవినీతి అక్రమాలకు పరాకాష్ట అని తెలిపారు, గోపాలన్న పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు, పద్మావతి మెడికల్ కాలేజీ తెచ్చింది గోపాలన్న అని తెలిపారు. రాష్ట్ర యస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపినాథ్ మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డికి దళితులంటే కోపమని దళితులపైనే అట్రాసిటీ కేసు పెటించిన ఘనత ఎమ్మెల్యే కే దక్కిందని తెలిపారు.

శ్రీకాళహస్తి రూరల్ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్ మాట్లాడుతూ బొజ్జల కుటుంబాన్ని విమర్శించే అర్హత లేదని, శ్రీకాళహస్తి ప్రజలకు గోపాలన్న ఎనలేని సేవలు సేవలు అందించారాని తెలిపారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాపి రెడ్డి మాటాడుతూ అపాచి కంపెనీకి శంకుస్థాపన చేసి ముందుకు అడుగు వెయ్యానికుండా చేసిన ఘనత మధుసూదన్ రెడ్డిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతారాముల ఆలయ కుంభాభిషేకంలో బియ్యపు పవిత్ర రెడ్డి

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:**తొట్టంబేడు మండలం పెద్దకన్నలి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారాముల ఆలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న తొట్టంబేడు మండల ఇన్చార్జి శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవ్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి,రాఘవ్ రెడ్డి,చైతన్య రెడ్డి,నరసింహ నాయుడు,చెంచు రెడ్డి, మునిచంద్ర రెడ్డి, రూప్ కుమార్ రెడ్డి,సురేష్ రెడ్డి,వినీత్ రెడ్డి,పవన్ కుమార్,సుకుమార్ రెడ్డి,సునీల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీకి భారీ షాక్...

### సైకిల్ చెంతకు వైసీపీ బడా నేతలు..

### "పులివర్తి నాని" గెలుపుకు కృషి, గెలిపిస్తామని ధీమా...



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి భారీ షాక్ తగిలింది. తిరుపతి రూరల్ మండలంలోని వైసీపీ సీనియర్ నేతలు, ప్రముఖులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. వైసీపీ సీనియర్ నాయకులు రమణ, చంద్రగిరి మాజీ జెడ్పీటీసీ సరిత రమణమూర్తి, తిరుపతి రూరల్ మండలం మార్కెట్ యార్డు చైర్మన్ వీరపల్లి గణపతి నాయుడు, శ్రీనివాసపురం వైస్ సర్పంచ్ బి.సునీల్, యువకులు శ్రీకాంత్, జనార్ధన్, భరత్, శ్రీను, సీనియర్ నేత వెంకట్ వేముల, ప్రసాద్ లు, పుదిపట్ల కు చెందిన రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ సర్పంచ్ బడి సుధాయాదవ్, మల్లంగుట పంచాయితీకి చెందిన వైసీపీ సింగిల్ విండో డైరెక్టర్ ముని కృష్ణా రెడ్డి, సాయినగర్, పుదిపట్ల ఎంపీటీసీ లు పూతలపట్టు వినోద్ కుమార్, మణ్యం శ్రీకాంత్, పుదిపట్ల వైస్ సర్పంచ్ మునిరత్నం నాయుడు, వైసీపీ సీనియర్ నేత ఎస్. ధనంజయ రెడ్డి, మల్లంగుట మాజీ సర్పంచ్ దిలీప్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జల్లా నాగార్జున యాదవ్, అమీర్ ఖాన్, నరేంద్ర, తేజ, సాయి ఆదివారం చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో ఉండవల్లిలోని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబపాలన, ఒంటెద్దు పోకడలతో విసిగివేసారె టీడీపీలో చేరుతున్నామని వారు అంటున్నారు. పార్టీ జెండా మోసినవారికి ప్రాధాన్యం, గుర్తింపు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు లోలోన కుమిలిపోతున్నారు. అందరూ పులివర్తి నాని గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ జెండాను చంద్రగిరి కోటపై రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రధానోపాధ్యాయులు పోన్ను రంగం సేవలు మరువలేనివి

### చిత్తూరు జిల్లా విద్య శాఖ అధికారి దేవరాజు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:**కార్వేటినగరం మండలం సిడికండిగ పంచాయతీ పరిధిలో ఉన్న కోదండ రామాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పోన్ను రంగం పదవి విరమణ కార్యక్రమం ఆదివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, అధ్యక్షతన జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు మాట్లాడుతూ విద్యాశాఖలో 36 సంవత్సరాలు పాటు ఎంతో సేవ చేశారని ఇతని సేవలు మరో లేవన్నారు. ప్రతి పాఠశాలకు పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు , పిల్లలు కావలసిన అన్ని వసతులను తన సొంత నిధులతో ఖర్చు పెట్టే వారిని ఇటువంటి సేవ చేయడం ఎవరికి రాదన్నారు. అనంతరం వారి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల విద్యాశాఖ అధికారి అరుణాచల్ రెడ్డి, పదవీ విరమణ పొందిన మండల విద్యాశాఖ అధికారులు రవిశంకర్ ఆంజనేయ నాయుడు. వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని, అన్ని సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# వైసీపీకి ఓటు వేద్దాం మరొకసారి జగన్మోహన్ రెడ్డి సీఎంని చేద్దాం



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్ :** వైసీపీకి ఓటు వేసి మరో సారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి కుమార్తెలు ప్రతిప్ గాంధీ, ఇందిరా ప్రియదర్శిని అన్నారు. కార్వేటినగరం పంచాయతీలోని పద్మ సరస్సు, గొల్ల ఇండ్లు, జగనన్న కాలనీ, కోట చెరువు దళితవాడ, గురువ రాజు గుంట, పట్టే వారి ఇంట్ల, బిల్లు దోన గ్రామాలలో ఆదివారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు పంచిపెట్టారు సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలు తిరిగి కావాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసే మరెన్నో సంక్షేమ పథ కాలు అమ్ములు అవుతుందని వారన్నారు వైసిపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలా లను అందించారని తెలిపారు పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి వైసిపి ప్రభుత్వంలో లబ్ధి చేకూరిందని దీని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వే సి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి కృపా లక్ష్మి, జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసే బాధ్యత మన అందరిపై ఉందని ఆమె ప్రజలకు తెలిపారు. ఎప్పుడు చేయి అభి వృద్ధి వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత జగన్మో హన్ రెడ్డి అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రి చేయడం, స్కంద పుష్కరణలో నిరా డం మండపం ఏర్పాటు చేయడం, కళ్యాణ మండపం అభి వృద్ధి చేయడం, ఆలయాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనం జయవర్మ, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, ఎంపీటీసీ సభ్య రాలు జయమ్మ, ఎస్ఆర్ పురం మార్కెటింగ్ కమిటీ ఉపా ధ్యక్షులు గోపి, గోపి, ఆరుముగం, సుబ్రహ్మణం, పద్మనాభ శెట్టి, ధనరాజ్, మండల కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మునికృష్ణ, హమీద్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి థామస్‌కు మద్దతుగా సైకిల్ ర్యాలీ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వి ఎం థామస్ కు మద్దతుగా ఐటిఐ ఉద్యోగులు మరియు ఎన్నారైలు సైకిల్ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. మండలంలోని దేవళం పేట నుండి కొత్తపల్లి మిట్టమీదుగా గంగాధర నెల్లూరు వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్ మాట్లాడుతూ పేదలందరికీ థామస్ అండగా నిలుస్తారని, థామస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జీడి నెల్లూరులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాలని ఆయన పార్టీ శ్రేణులకు నిర్దేశం చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టి బాబు నాయుడు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. టిడిపి అభ్యర్థి థామస్ కుమారుడు రాహుల్ ర్యాలీలో పాల్గొని యువతను ఉత్తేజపరచారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు

## బొజ్జల సుధీర్ రెడ్డికి చంద్రబాబు బి ఫామ్



విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి బీ ఫామ్ అందుకొన్నారు.

## వైయస్సార్సీపి అభ్యర్థి భరత్ ప్రొద్దులముతో

# వైసీపీ నాయకులు ముస్లిం దంపతులపై దాడి

**భరత్ నీతిమాలిన చర్య.. ముస్లిం మహిళ అని కూడా చూడకుండా ఇంట్లో నుండి బయటకు లాగి నడిరోడ్డుపై చంపాలని ప్రయత్నించిన వైసిపి నాయకులు.. ముస్లింలకు మాన ప్రాణ ఆస్తులకు రక్షణ కల్పించిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు... కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా**



**రామకుప్పం, మేజర్ న్యూస్:** రామకుప్పం మండలం 89 పెద్దూరుకు చెందిన వైసిపి నాయకులు వైయస్సార్సీపి అభ్యర్థి భరత్ సహకారంతో ఒక ముస్లిం కుటుంబాన్ని చంపాలని ప్రయత్నించడం చాలా నీతిమలిన చర్య అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబ నాయుడు నామినేషన్ ర్యాలీకి రామకుప్పం మండలం 89 పెద్దూరు నివాసి నస్రుల్ వచ్చారని కచ్చతో వైయస్సార్సీపి అభ్యర్థి భరత్ సహకారంతో స్థానిక వైసీపీ నాయకులు వారిని చంపేందుకు ప్రయత్నించడం మహిళని చూడకుండా బయటకు లాగి నానా దుర్భాష పదజాలాలు వాడి వారికి చంపే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు వారు భయాందోళనలతో గుప్పెట్లో ప్రాణం పెట్టుకుని ఉన్నారని తెలిపారు ముస్లింల పైన కపట ప్రేమ చూపిస్తున్న జగన్ రెడ్డి ఈ విషయంపై నోరు కూడా మెదపకపోవడం ఆయనకు ముస్లింలపై ఎంత ప్రేమ ఉన్నదో స్పష్టమవుతుందన్నారు కుప్పం నియోజకవర్గంలో ముస్లిం సహోదరులు ఏకధాటిగా టిడిపికి ఆదరిస్తున్నారని అసూయ ద్వేషాలతో కుప్పం నియోజకవర్గ ముస్లిం మైనార్టీలకు భయభ్రాంతులకు గురి చేసి తన వైపు తిప్పుకోవచ్చని చూస్తే ముస్లింలు ఎవరూ భయప డే వారు లేరన్నారు ముస్లిం మైనార్టీల పట్ల వారి మాన ప్రాణ ఆస్తులకు రక్షణ కోసం చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ఉంటారని తెలియజేశారు వారి కుటుంబానికి ప్రాణహాని ఉండాది అని వారికి ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత భరత్ దే అని తీవ్రంగా దుయ్యబట్టారు. భరత్ ఇటువంటి నీచపు ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు రానున్న ఎన్నికల్లో ఇలా భయభ్రాంతులకు గురి చేసి గెలవచ్చనే దురుద్దేశం పగటి కల ను మర్చిపోవాలన్నారు స్థానిక అధికార పార్టీ అండదండలతో కేసును నీరుగార్చాలని ప్రయత్నాలు చేస్తున్నారని బాధ్యులైన వారిపై వెంటనే 307 సెక్షన్లు కింద కేసు బుక్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర మహిళా కమిషన్కు మరియు జాతీయ మహిళా కమిషన్కు రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రామ్ కుప్పం మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి మాజీ జెడ్పిటిసి మునుస్వామి మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ ఆన్సర్ సలాం సాబ్ క్లస్టర్ ఇంచార్జ్ రఫీ మండల ప్రధాన కార్యదర్శి ఆదిల్ చాంద్ బాషా నిసార్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సత్య వేడు,శ్రీకాళహస్తిలో గెలుపు బాధ్యత మీదే

### ఎస్సివికి ఆదేశం చంద్రబాబు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సత్య వేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గలులలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచేలా పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేస్తూ కీలక పాత్ర పోషించాలని, గెలుపు బాధ్యతలు మీదే అని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడును తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సత్తివేడులో శనివారం రాత్రి బహిరంగ సభ అనంతరం పార్టీ ముఖ్య నాయకులుతో పార్టీ అధినేత చంద్రబాబు అంతర్గత సమావేశం జరిపారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ అధినేత చంద్ర బాబు దృష్టికి తీసుకువచ్చారు. వైసిపి ఎమ్మెల్యేగా పనిచేసిన ఆదిమూలం ప్రస్తుతం టిడిపి అభ్యర్థి కావడం, స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. దీంతో పార్టీ క్యాడర్, అభ్యర్థుల మధ్య సమన్వయం చేస్తూ కీలకంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడును పార్టీ అధినేత చంద్రబాబు కోరారు. ప్రతి ఓటు ముఖ్యం, ప్రతి నాయకుడు, కార్యకర్త ను ప్రోత్సహిస్తూ అభ్యర్థిలతో సమన్వయం చేసుకుంటూ పార్టీని విజయ పదంలో నడిపించేలా చేయాలని బాబు సూచించారు. సత్యవేడు శ్రీకాళహస్తి నియోజక వర్గాలు లో పార్టీలో అంతర్గత విభేదాలు, స్థానిక సమస్యలను సీనియర్ లీడర్ గా పరిష్కారం చేస్తూ, పార్టీ అభ్యర్థులు క్యాడర్ కలిసి ఏకతాటిపై నడిచేలా చేస్తూ అధిక మెజార్టీతో గెలిచే విధంగా చేయాలని కోరారు. శ్రీకాళహస్తి సత్తివేడు నియోజకవర్గాల్లో సమన్వయకర్తగా కీలక పాత్ర పోషిస్తూ పార్టీని విజయపథంలో నడిపించే బాధ్యత మీ భుజ స్కందాలపై ఉందని గుర్తు చేస్తూ ఎస్సివి నాయుడును చంద్రబాబు ఆదేశించారు.

## కుప్పం నర్సింగ్ కళాశాలలో

# ఘనంగా వార్షిక దినోత్సవ వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్**

కుప్పం నర్సింగ్ కళాశాలలో శనివారం 3 వ నర్సింగ్ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి.సీ.ఎన్ విద్యా సంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్, శాంతా నాగరాజ్, వైస్ చైర్మన్ సునీల్ రాజ్, సి.ఇ.ఓ సాగర్ రాజ్, బి.వి. కాంత్యాయని, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జే జోషప్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్బంగా బి.సి నాగరాజ్ మాట్లాడుతూ ఈ బీ.సీ.ఎన్‌లో నర్సింగ్ వృత్తిని ఎంచుకొన్న ప్రతి ఒక్క విద్యార్థిని అభినందించారు. నర్సింగ్ వృత్తి అతి ఉన్నతమైన సేవా భావంతో కలిగిన వృత్తి ప్రస్తుతం ఉన్న సమాజంలో ప్రతి ఒక్కరికీ వైద్యులు ఇచ్చే ఔషదం ఎంత ముఖ్యమో నర్సులు చేసే సేవలు కుడా అంతే ముఖ్యమని తెలిపారు. వైస్ చైర్మన్ సునీల్ రాజ్ మాట్లాడుతూ ఒక మైరల్ స్టోరీలో ఉన్న గొప్పతనాన్ని తెలుపుతూ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఏం జరిగినా అందులో ఒక మంచిని మాత్రమే తీసుకొని తమ తమ వృత్తిలో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.వి కాత్యాయని మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నర్సింగ్ విద్యా విధానం విలువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి కళాపోషకాలు నాట్య నృత్యాలు ప్రదర్శించారు.





# ఇందిరమ్మ రాజ్యంలోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

## గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కేంద్రం రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే ఇంటింటా సౌభాగ్యం కలుగుతుందని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం డి ఎం పురం పంచాయతీ, ఏం ఏం విలాసం పంచాయతీలో గుండుగని దళితవాడ, ముక్కరవానిపల్లి పంచాయతీలలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు,రాజన్న బిడ్డ వైయస్ షర్మిలమ్మ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు, ఉపాధి హామీ కూలీని 400కు పెంచడం, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ, ఐదు లక్షలతో ఇందిరమ్మ గృహాలు, కేంద్రంలో 30 లక్షలు రాష్ట్రంలో 2.25 లక్షల ఉద్యోగాల నియామకం, విద్యార్థులకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, రైతులకు గిట్టుబాటు ధర వంటి హామీలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని ఓటర్లను కోరారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించడం సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, శివారెడ్డి, జయచంద్రా రాజు, అర్జునయ్య, పండురాజు, రాజయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ సుద్ధ గుంట వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# పిచ్చాటూరు నాగలాపురం మండలాల్లో కలెక్టర్ పర్యటనలు



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** నారాయణవనం అనంతరం పిచ్చాటూరు మండల తాసిల్దారు కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కలెక్షన్‌కు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను, రిజిస్టర్లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఫారం 12 నందు పోస్టల్ బ్యాలెట్ ఏ విధంగా సేకరిస్తున్నారని అడిగి తెలుసుకుని మాట్లాడుతూ తహశీల్దార్లు తమ నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు అందచేయు ఫారం-12 ధరఖాస్తులను ఒక రిజిస్టర్ నందు, ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు వివరములు వేరే రిజిస్టర్ నందు నమోదు చేయవలెనని ఆదేశించారు. సెక్టరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, హెూం ఓటింగ్ 85 సం. పై బడిన వారిని సంప్రదించినప్పుడు వారికి పోలింగ్ కేంద్రాల్లో చేస్తున్న ఏర్పాట్లు వివరించి వారు పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ వేయడానికి అంగీకారం ఉంటే తదనుగుణంగా వారితో ఫోటో, రికార్డింగ్ ఉండాలని సూచించారు. ఎపిక్ పంపిణీ, క్లెయిమ్స్ పెండింగ్ ఏమి లేవని అధికారులు కలెక్టర్ కు వివరించారు. బందోబస్తు పూర్తి స్థాయిలో ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు లేకుండా పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిచ్చాటూరు మండలం అనంతరం నాగలాపురం మండలం సురుటుపల్లి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును, అక్కడ ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వైవలేన్స్ టీమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.లి అందులోని ఉన్న జీఎస్టీ అధికారులు, రెవెన్యూ, పంచాయితీ రాజ్, పోలీస్, కేంద్ర బలగాలతో మాట్లాడి ఎలాంటి నగదు, మద్యం, డ్రగ్స్ తదితర ఓటర్ ప్రభావితం చేసే అంశాలపై 24ఇంటు7 పూర్తి నిఘా ఉండాలి అని సూచించారు.

# ఘనంగా కమ్మ భవనంకు భూమిపూజ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో కమ్మసంక్షేమ సంఘం(కాస్) అంతర్జాతీయ కమ్మ భవన్ నిర్మాణ భూమిపూజ ఆదివారం తిరుపతి రూరల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. 86 సెంట్ల భూమిలో అంతర్జాతీయ కమ్మ భవన్ నిర్మాణానికి కాస్ అధ్యక్షులు పులిపాటి పురంధర్ నాయుడు, కార్యదర్శి దేవబత్తిని గురప్పనాయుడు, నిర్వాహక కార్యదర్శి వేమూరి జయరాం ప్రసాద్, కోశాధికారి తమ్మినేని వెంకటేశ్వర్లు కార్యవర్గ సభ్యులు పాల్గొని పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లూరి ఇందుశేఖర్ నిర్వాహకులకు రూ. 1.5 కోట్ల విరాళం చెక్కులను అందజేశారు. అలాగే హైదరాబాదులోని అమీర్ పేట కమ్మ సంఘం వారు రూ.కోటి విరాళం ప్రకటించారు. భూమిపూజ మహోత్సవంలో ఇంకా శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య మురళి, విశ్రాంత ఆచార్యులు గార్లపాటి దామోదర నాయుడు, ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి, డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల, తుమ్మల రమేష్ చంద్రబోస్, చలసాని వెంకటేశ్వరరావు (సివి.రావు), సతీష్మమన, నన్నపనేని నాగేశ్వరరావు, రావెల సత్యనారాయణ తదితరులు విశిష్ట అతిథులుగా దేశ, విదేశాలకు చెందిన కమ్మవారు పాల్గొన్నారు. తిరుపతి వంటి మహానగరంలో దేశవిదేశాలనుంచీ విచ్చేసే కమ్మవారి విడిదికోసం ఐదు అంతస్తుల భవనం నిర్మించుకోవడం సంతోషంగా ఉందని, కమ్మవారి సంక్షేమం కోసం కాస్ కృషి చేస్తుందని నిర్వాహకులు ప్రకటించారు.



# టీడీపీకి మద్దతుగా ప్రవాసాంధ్రుల సైకిల్ ర్యాలీ

## - ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సైకిల్ ర్యాలీ

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వెదురుకుప్పం మండలం దేవలంపేట నుండి కొత్తపల్లి మిట్ట మీదుగా ఎస్సార్ పురం మండలం వరకు టిడిపి బెంగళూరు టీం ఆధ్వర్యంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు కు మద్దతుగా భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించేందుకు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు అదేవిధంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని అందుకు గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు అదేవిధంగా రాష్ట్రం ప్రజలు అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలన్నారు. వీరికి మద్దతుగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ తనయుడు రాహుల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టిబాబు నాయుడు ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద రావు టీం పాల్గొని మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం మండల పార్టీ అధ్యక్షులు లోకనాథన్‌రెడ్డి, గురుశాల కిషన్, సూరి రెడ్డి, వేమన్న నాయుడు రావిళ్ల లోకేష్, కుమార స్వామి, భీమినేని సురేష్, గుత్త అమ ర్నాథ్, గుత్త గురు ప్రసాద్, పావులూరి ఢిల్లీ బాబు, హేమంత్, తిలక్, నవీన్, స్వరూప్, జ్యోతి, గురునాథం, జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ జాతర వాయిదా..సంప్రదాయ విరుద్ధం

## -పునః పరిశీలన చేయండి

## - జిల్లా కలెక్టర్‌కు నవీన్ విజ్ఞప్తి



**తిరుపతిఅర్బన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలను సాకుగా చూపుతూ తరతరాలుగా ఆనవైతిగా వస్తున్న తిరుపతి గంగమ్మ జాతరను వాయిదా వేయడం సాంప్రదాయ విరుద్ధమని, ఈ విషయంపై పునః పరిశీలించాలని తిరుపతి ఎన్నికల అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్, జిల్లా కలెక్టర్ లకు రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి.నవీన్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ స్థానిక శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర వాయిదా నిర్ణయం పై దేవాదాయ శాఖ, పోలీసు, నగరపాలక సంస్థ, తరతరాలుగా అమ్మవారి విశ్వరూపం తయారుచేసే తిరుపతి విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులతో, మట్టి తీసుకువచ్చే కుమ్మరి వాళ్ళతో,వేదికను తయారు చేసే వడ్రంగితో సహా అవిలాలలోని గ్రామ పెద్దలు,కైకాల వంశస్తులతో, తిరుపతిలోని స్థానిక భక్తులతో తక్షణం జిల్లా కలెక్టర్,పోలీసు ఉన్నతాధికారులు, నగరపాలక సంస్థ కమిషనర్ అత్యవ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి స్థానికులు ఆలోచనలను, సూచనలను తీసుకుని ఏకాభిప్రాయంతో జాతర నిర్ణయం తీసుకోవాలని కోరారు. శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరకు వందల సంవత్సరాల చరిత్ర ఉందని, ఆనవాయితీ ప్రకారం అవిలాల చాటింపుతో తిరుపతి జాతర ప్రారంభమవుతుందని, తరతరాలుగా జరుగుతున్న గంగమ్మ జాతర సంప్రదాయానికి మంగళం పాడే విధంగా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం మహా అపచారం అన్నారు. కరోనా సమయంలో సైతం ఆనవాయితీ ప్రకారం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను అదేవిధంగా గంగమ్మ జాతరను ఏకాంతంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఉగాది శ్రీరామనవమి రంజాన్ లాంటి అనేక పండుగలను ఊరువాడ నిర్వహించారని, భద్రాచలంతో పాటు ప్రతి శ్రీరాముని దేవాలయంలో ఎంతో వైభవంగా కళ్యాణాలు జరిగాయి అన్నారు. రాష్ట్రంలో రాబోవు రోజుల్లో వినాయక చవితి,దసరా, తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఒకవేళ ఎలక్షన్లు వస్తే అప్పుడు కూడా ఇలాగే వాయిదా వేస్తారేమో అని అనుమానాలు హిందూ భక్తుల్లో కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గంగమ్మ జాతర విషయంలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే.. స్థానిక అమ్మవారి భక్తుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాధికారులను అధికార పార్టీ నాయకులను నవీన్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

# ముస్లిం దంపతులపై దాడి నీచమైన చర్య

## - కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా



**రామకుప్పం, మేజర్‌న్యూస్:** రామకుప్పం మండలం 89 పెద్దూరుకు చెందిన వైసిపి నాయకులు వైయస్సార్సీపి అభ్యర్థి భరత్ సహకారంతో ఒక ముస్లిం కుటుంబాన్ని చంపాలని ప్రయత్నించడం చాలా నీతిమాలిన చర్య అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ..చంద్రబాబు నాయుడు నామినేషన్ సందర్భంగా ర్యాలీకి రామకుప్పం మండలం 89 పెద్దూరు నివాసి నస్రుల్ వచ్చారనే కక్షతో వైయస్సార్సీపి అభ్యర్థి భరత్ సహకారంతో స్థానిక వైసీపీ నాయకులు వారిని చంపేందుకు ప్రయత్నించడం మహిళని కుడా చూడకుండా బయటకు లాగి నానా దుర్భాష పదజాలాలు వాడి వారికి చంపే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు.వారు భయాందోళనలతో గుప్పెట్లో ప్రాణం పెట్టుకుని ఉన్నారని తెలిపారు. ముస్లింల పైన కపట ప్రేమ చూపిస్తున్న జగన్ రెడ్డి ఈ విషయంపై నోరు కూడా మెదపకపోవడం ఆయనకు ముస్లింలపై ఎంత ప్రేమ ఉన్నదో స్పష్టమవుతుందన్నారు.కుప్పం నియోజకవర్గంలో ముస్లిం సహెూదరులు ఏకధాటిగా టిడిపికి ఆదరిస్తున్నారని అసూయ ద్వేషాలతో కుప్పం నియోజకవర్గ ముస్లిం మైనార్టీలకు భయభ్రాంతులకు గురి చేసి తన వైపు తిప్పుకోవచ్చని చూస్తే ముస్లింలు ఎవరూ భయపడేవారు లేరన్నారు.ముస్లిం మైనార్టీల పట్ల వారి మాన ప్రాణ ఆస్తులకు రక్షణ కోసం చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ఉంటారని తెలియజేశారు.వారి కుటుంబానికి ప్రాణహాని ఉండాదని వారికి ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత భరత్ ది. వైసీపీ నాయకులదే అని తీవ్రంగా దుయ్యబట్టారు. భరత్ ఇటువంటి నీచపు ఆలోచనలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.రానున్న ఎన్నికల్లో ఇలా భయభ్రాంతులకు గురి చేసి గెలవచ్చనే దురుద్దేశం పగటి కల ను మర్చిపోవాలన్నారు. కుప్పం నియోజకవర్గ ముస్లిం ప్రజలు వివేకవంతులు అని వైసీపీ నాయకుల యొక్క ఆగడాలకు దౌర్జన్యాలకు ఎవరు భయపడరని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్ కు తప్పకుండా గుణ పాఠం చెప్తారని చెప్పారు. స్థానిక అధికార పార్టీ అండదండలతో కేసును నీరుగార్చాలని ప్రయత్నాలు చేస్తున్నారని బాధ్యులైన వారిపై వెంటనే 307 సెక్షన్లు కింద కేసు బుక్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై రాష్ట్ర మహిళా కమిషన్కు మరియు జాతీయ మహిళా కమిషన్కు రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మును స్వామి, మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్దార్, అన్సర్, సలాం సాబ్ ,క్లస్టర్ ఇంచార్జ్ రఫీ, మండల ప్రధాన కార్యదర్శి ఆదిల్ చాంద్ బాషా,నిసార్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బోయకొండలో భక్తుల రద్దీ



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తజనంతో కిటకిటలాడింది. ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు కొండకి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. చల్లని తల్లి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. వేసవి ఎండలకు నడక మార్గంలో భక్తులు ఇబ్బందులకు గురి అయ్యారు. నడక మార్గంలో చలువ పందిళ్లు, విరివిగా తాగునీటి వసతి కల్పించాలని భక్తులు కోరారు. భక్తులకు ఉచిత అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రమౌళి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శబరికి ఘన సన్మానం



**పలమనేరు, మేజర్ న్యూస్:** శ్రీరామనవమి వేడుకల్లో బాగంగ పలమనేరు పట్టణ బజారువీధిలో వున్న శ్రీసీతారామంజనేయ (ఆంజనేయస్వామిగుడి)నందు భక్తితో సేవలందిస్తున్న తాయమ్మ తనజీవితాన్నే రామాంజనేయ గుడికి అంకితం చేసి ఆ గుడికి తానేభక్తురాలు తానే సేవకరాలు రేయి పగలు గుడి యందే నివసిస్తు భజనలు చేస్తు శ్రీసీతారామంజనేయల భక్తిపాటలు పాడుకుంటు భక్తులకు నేర్పిస్తు గుడిముందు కల్లాపు చల్లి ముగ్గులువేసిగుడి నిచూసి మరుసిపోతు ఆ శ్రీ రామచంద్రచూశావా తండ్రి అని తన్మయత్వంతో భక్తితో పరవసించే భక్తురాలు నిభక్తుల నడుమ పూలహారంవేసి దుశ్యాలవా కప్పి ఘనంగా సన్మానించే భాగ్యాం మాకు కలిగినందుకు ఈసందర్భంగా అల్పాహారం కూడా యోగ గురు నందగోపాల్, రాము సేవాకార్యకర్త మధుమోహన్ రావ్, పూలేగోవిందస్వామి, తదితరులు ఆమెను సన్మానించారు.

# చంద్రబాబు సమక్షంలో పలమనేరు ప్రముఖులు పార్టీలో చేరిక



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ మేరకు సత్యవేడు నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమానికి ఆయన విచ్చేసిన సందర్భంలో హెలిప్యాడ్ వద్ద మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పలమనేరు నియోజకవర్గంలోని పెద్దపంజాని మండలం మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, పలమనేరు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ కిరణ్ కుమార్, మాజీ గంగమ్మ గుడి చైర్మన్, మాజీ కౌన్సిలర్ ఏకే మూర్తి,మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఎస్.కే.ఎఫ్. మండి యజమాని ఫిరోజ్‌లు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజా పీర్, నాగరాజు, మాజీ కౌన్సిలర్ దీపిక కృష్ణమూర్తి, నదీమ్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, మరొకరికి గాయాలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని బిల్లేరుకు చెందిన శ్రీనివాసులు,మూర్తి ఇద్దరు తమ ద్విచక్ర వాహనం పైన బిల్లేరు నుండి బోయకొండకు వెళ్తుండగా మార్గమధ్యలో కాగతి సమీపాన గల మునస్వామి కోళ్ళఫారం వద్ద కాగతి వైపు నుండి గుట్టకిందపల్లి వైపు వస్తున్న ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని డీ కొట్టింది. ఈ ఘటనలో శ్రీనివాసులు(45) అక్కడికక్కడే మృతి చెందగా,మూర్తికి గాయాలయ్యాయి. మూర్తిని వైద్యచికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆక్రమించిన భూములన్నీ

# తక్షణమే రైతులకు స్వాధీనం చేయాలి



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం బష్టాండు దగ్గర జరిగిన హేతువాద సంఘం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆసంఘ రాష్ట్రాధ్యక్షుడు నార్నెవెంకటసుబ్బయ్య మాట్లడుతూ దాదాపు 16 సంవత్సరాలక్రితం చేదుళ్ళపాకం గ్రామానికిచెందిన పేదరైతుల సీలింగు భూమి మూడెకరాల డెబ్బైనాలుగు సెంట్లను ఆక్రమించి ఒక దొంగస్వామి, అక్రమంగా ఆశ్రమం నిర్మించి మోసంచేస్తున్నాడు. రెవెన్యూ అదికారులు ఈ 16 సంవత్సరాల నుండి ఓ సంస్థ కొమ్ము కాస్తూ కోర్టులో స్టె వేకేట్‌కు కౌంటరు వెయ్యకుండా దొంగస్వామి కి దాసోహమంటూ వస్తున్నారు. అయితే ఈసంవత్సరం జనవరి 10 తేదీన హైకోర్టు కల్కి ఆశ్రమం వారి పిటిషన్ కొట్టేసింది.దాదాపు మూడునెలలు గడచిపోయింది.ఇంతవరకు అతీగతిలేదు. అదికారులు దున్నపోతుమీద వర్షంపడిన చందంగా నిర్లక్షంగా,బ్యాధ్యతారహితంగా,ఎదోకరకంగా కాలయాపన చేసి,కోర్టుకొట్టేసినా కూడా ఆభూమిని కల్కికి దారదత్తం చెయ్యాలని చూస్తున్నారు.అధికారులు ఇంకా ఎన్నాళ్లు నాటకాలు ఆడతారు? రైతులభూమి రైతులకు అప్పజెప్పటానికి అధికారులకు ఎమిటి ఇబ్బంది ? అందుకె అశ్రమంవారు,అధికారులు కుమ్మక్కైనారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.కనుక తక్షణమె అధికారులు రైతులభూమి రైతులకుఅప్పజెప్పి తమ నిజాయితీని నిరూపించుకోవాలి.లేనిఎడల కోర్టుధిక్కారణ క్రింద అధికారులు కేసును ఎదుర్కోవలసి ఉంటుంది అని హేతువాదసంఘం హెచ్చరిస్తుంది.ఇంకాఈసమావేశంలో హేతువాదసంఘనాయకుల. రాజు,వెంకటరమణ,రైతులు చంద్రశేఖర్, రాజయ్య లు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమితోనే బీసీ సాధికారత సాధ్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సామాజిక న్యాయం పేరుతో వైసీపీ పాలనలో బీసీలను అణచవేతకు గురి చేశారని, రానున్న ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో బీసీలకు సాధికారత తో న్యాయం జరుగుతుందని కొత్త ఎన్డీఏ కూటమి నేతలు అన్నారు. ఆదివారం ప్రశ్నలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజేపి రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి, టిడిపి కార్పోరేటర్ ఆర్సీ మునికృష్ణ, జనసేన పిఏసి కార్యదర్శి సుభాషిణి మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని ఎన్డీఏ కూటమి అభ్యర్థులలైన ఆరణి శ్రీనివాసులు, వరప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. సామాజికన్యాయం పేరిట తిరుపతిలో బిసి మహిళను మేయర్ ను చేసిన ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తన కొడుకు అభినయ్ రెడ్డికి డిప్యూటి మేయర్ పదవి ఇప్పించి మేయర్ ను డమ్మీ చేశారని వారు విమర్శించారు. మాస్టర్ ఫ్లాన్ రోడ్లు వేశామని డప్పుకొట్టుకుంటున్న డిప్యూటి మేయర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్ రెడ్డి శిలాఫలకాల్లో కనీసం మేయర్ పేరు వేయలేదని వారు ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో కేవలం రెడ్లకు మాత్రమే పదవులు దక్కాయని వారు తెలిపారు. వచ్చేది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం తథ్యమని బిసిలకు కూటమి ప్రభుత్వంలో మాత్రమే న్యాయం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. వచ్చే నెల జరగనున్న ఎన్నికల్లో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును, పార్లమెంట్ ఎంపిగా వరప్రసాద్ లను గెలిపించాలని కోరారు.

# బీజేపీ నుండి వైకాపాలో చేరిక

## - శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం, వెంకటాపురం, సుబ్బానాయుడు కండ్రిగ గ్రామం, బిజెపికి చెందిన 30



వైయస్ ఆర్ పార్టీలో చేరుతున్న బీజేపీ నాయకులు

కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు తోమూరు చంగల్ రాయిరెడ్డి, సి భాస్కర్, కే కృష్ణారెడ్డి, జి భక్తారెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జి మునస్వామి రెడ్డి, కే మోహన్ రెడ్డి, ఎస్ మధు, కే మునిరాజా, ఎం వెంకటయ్య, ఎం రవి, కే రమేష్, ఈ బత్తయ్య, ఎం వెంకటరెడ్డి, కే గురవయ్య, కే రోశయ్య, ఈ బత్తయ్య తదితరులకు బియ్యపు మధుసూదన్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు శ్రీకాళహస్తిలో మధన్న చేస్తున్న అభివృద్ధికి అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, రామిరెడ్డి, దామోదర్ రెడ్డి,సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్కోర్డు ముత్తు, అమర్నాథ్ రెడ్డి,జై చంద్రారెడ్డి, వయ్యాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడానికే ఈక్వెస్ట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యత లక్షణాలను వివిధ కార్యక్రమాల ద్వారా పెంపొందించడానికి ఎమరాల్డ్స్ విద్యా సంస్థల్లో విభిన్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని ఎమరాల్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్‌లు పేర్కొన్నారు. నరసింహతీర్థం రోడ్డు మార్గంలోని ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో ఆదివారం విద్యార్థులకు ఈక్వెస్ట్ 24 ను ఘనంగా నిర్వహించారు. ఈక్వెస్ట్ 24 లో భాగంగా స్టాక్ గేమ్, బిజినెస్ క్విజ్, కేస్ స్టడీ, టాలెంట్ హంట్, పివోట్ స్ట్రాటజీ విభాగాలలో పోటీలను నిర్వహించామన్నారు. ఈ ఈక్వెస్ట్ 24 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింతగా మెరుగుపరచుకోవడానికి అవకాశాలు లభిస్తాయని, తద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను, ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకునే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. ఈక్వెస్ట్ 24 ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థుల వివరాలను కళాశాల ఉపసంచాలకులు ఎం. మునిరత్నం తెలిపారు. బిజినెస్ క్విజ్ ప్రథమ స్థానంలో అజిత్ కృష, కే. ఝాన్సీ ప్రియా, ద్వితీయ స్థానంలో ఎం. కుష్ జైన్, కే. పీయూష్ జైన్, ఫైనాన్స్, స్టాక్ గేమ్ ప్రథమ స్థానంలో కే. జయదుర్గప్రసాద్, ఎస్.యష్ రాజ్, ద్వితీయ స్థానంలో ఎం.కుష్ జైన్, కే. పీయూష్ జైన్, కేస్ స్టడీ ప్రథమ స్థానంలో ఆర్.ఆర్తీప్రతీక్,



ఆర్తి పరాక్‌కు అవార్డును అందిస్తున్న దృశ్యం

బీ.సాహిత్య, ద్వితీయ స్థానంలో యస్. గుహన్ బివి. వెంకటసాయి, పివోట్ స్ట్రాటజీ ప్రథమ స్థానంలో ఎయస్.కావ్యశ్రీ, కే. సింధు, ద్వితీయ స్థానంలో జి. వినోద్, ఎస్.సల్మాన్, టాలెంట్ హంట్ ప్రథమ స్థానంలో ఎస్. సుజ్ఞాన్, పిఎం.యస్వంత్, ద్వితీయ స్థానంలో ఎస్. నౌఫా, ఎస్‌కె. రుఖ్సాన నిలిచారన్నారు. ఈక్వెస్ట్ 24 పోటీలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గ్యాంగ్ మేనేజర్ అవార్డును ఆర్తి పరాక్ కైవసం చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాఫర్ వల్లి, రమ్యకృష్ణ, భానుకిరణ్, భాగ్యలక్ష్మి, అజిత, రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీ

**పలమనేరు మేజర్ న్యూస్:** వాహనాలను తనిఖీ చేసిన పలమనేరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలమనేరు డిఎస్పి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సిఐ చంద్ర శేఖర్ వాహనాలను ఉదయం 5 గంటల నుండి 9 గంటల వరకు తనిఖీలను చేపట్టారు. రోడ్డుపై వెళ్లే వాహనాలను జూనియర్ కళాశాల వద్ద గుడియాతం రోడ్డు నందు నిర్వహించడం జరిగింది. ఇందులో కేంద్ర బలగాలతో పాటు పలమనేరు పోలీసులు పాల్గొన్నారు.



# జగనన్న కోసం తడ మండలం సిద్ధం

**" మంచి చేసిన జగనన్నను ఆదరిస్తాం... అండగా ఉంటాం : రామాపురం పంచాయతీ ప్రజలు**

**తడ మేజర్‌న్యూస్:** శాసన సభ్యులు కిలివేటి సంజీవన్న ఆదేశాల మేరకు తడ మండల కన్వీనర్ తడ సర్పంచ్ కెళవి ఆర్ముగం ఆధ్వర్యంలో మా తడ మండలం సిద్ధం జగనన్న కోసం సంజీవన్న గెలుపు కోసం ఎన్నికల ప్రచారం ఆదివారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తడ మండలంలోని రామాపురం గ్రామా పంచాయతీల్లో ఉన్నటువంటి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యంపిపి కొళవి రఘు రెడ్డి, జెసిఎస్. కన్వీనర్ ఆర్కే సుందర్ రెడ్డీ మాజీ ఏయం.సి చైర్మన్ మారం రెడ్డి కృష్ణా రెడ్డీ . ఏయంసి వైస్ చైర్మన్ నాగరాజు రెడ్డి . తడ మండల వైస్ కన్వీనర్ లు నందా రెడ్డి , మొలవాయుల రమేష్ రెడ్డి .తడ మండల వైఎస్ఆర్సీపీ సేవాదళ్ అధ్యక్షులు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రమేష్, తడ మండల ఎక్స్ బీసీ సెల్ అధ్యక్షులు మునస్వామీ రెడ్డి ,తడ మండల యూత్ ప్రెసిడెంట్ తిరుమల రెడ్డి, పూడి సర్పంచ్ పరమశివం, బీవీ పాళ్యం సర్పంచ్ కోడి ప్రకాష్, వెనాడు వాసు మొదల్యార్, స్థానిక రామాపురం, ఎంపీటీసీ సుధాకర్, సీనియర్ నాయకులు రాధ కృష్ణ, ఇరకం ఎంపీటీసీ మణి, పెరియవేట్టు సర్పంచ్ చిన్నప్పన్, తడ మండల ప్రచారం అధ్యక్షులు మురుగన్ రెడ్డి, తడ కండ్రిగ బూత్ కన్వీనర్ సచివాలయం కన్వీనర్ సుబ్బారావు, తడ కండ్రిగ వైస్ సర్పంచ్ రాజ్ కుమార్ తడ కండిగ సీనియర్ నాయకులు జయకుమార్ రెడ్డి,గృహ సారథులు, సచివాలయం కన్వీనర్‌లు, బూత్ కన్వీనర్‌లు, సోషల్ మీడియా సైనికులు, నాయకులు, కార్యకర్తలు,పత్రికా సోదరులకు, ప్రింట్ మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికెళ్లి జగనన్న చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ పాలన ను తిరిగి కొనసాగించుకోవాలంటే మే 13 నా జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి సూళ్లూరుపేట శాసనసభ్యులుగా కిలివేటి సంజీవయ్య గారిని తిరుపతి పార్లమెంటు అభ్యర్థిగా గురుమూర్తిని అఖండ మెజారిటీతో గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రి గా చేసుకోవడానికి మనమందారం కలసి కట్టుగా పనిచేయాలనిఅందరం కలసి ప్రజలందరినీ స్వహస్తాలతో కోరడమైనది

# కిలివేటి గెలుపే నా లక్ష్యం : కామిరెడ్డి

## కామిరెడ్డి ఆదేశాలతో ప్రారంభమైన ప్రచారం
## వాడవాడల వైసీపీ ప్రచారం చేసిన స్థానికులు

పెళ్లకూరు మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి గా బరిలో నిలుస్తున్న కిలివేటి సంజీవయ్య గెలుపే నా గురి అని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు.మండలంలోని 24 పంచాయతీలో ఆయన ఆదేశాలు మేరకు ఆయా పంచాయతీ వైసీపీ నాయకులు జోరు ఎత్తున ప్రచారం చేస్తున్నారు.మండలంలోని నెలబల్లి నందు మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, అక్కగారిపేట లోని జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, చెంబేడు లోని మండల కన్వినర్ ఒబ్బు వెంకట రత్నం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. 24 పంచాయతిలోని వైసీపీ నాయకులు ప్రతి గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియ చేసి మీ అమూల్య మైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎన్.డి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజలు వైసీపీ కి మరోసారి అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలు కంకణం కట్టుకొని ఉన్నారని వారు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదటి రోజే వైసీపీ ప్రచారానికి విశేషమైన స్పందన లభించిందని స్థానిక నాయకులు చెబుతున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలివేటి సంజీవయ్యను తిరుపతి పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దిల గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా మండలంలోని ప్రజలందరూ కృషి చేయాలని ఎన్ డి సి సి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.



# మోసపూరిత హామీలు ఇచ్చి జగన్‌కు పాలించే హక్కు లేదు

**- ఫ్యానుకు ఓటు వేస్తే కరెంటు బిల్లులతో ఉరివేసుకోవాలి**
**- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆరోపణ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అధికార కోసం ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చని మోసగాడు జగన్కు పాలించే హక్కు లేదని, అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని మాట తప్పి ఏ అర్హత ఉందని సిద్ధం యాత్రతో సీఎం జగన్ జనంలో ఎలా తిరుగుతున్నారో చెప్పాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ప్రశ్నించారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా విద్యుత్ బిల్లులు ఉరితాడులకు చుట్టి మీడియా ముందు ప్రదర్శించారు. విద్యుత్ చార్జీలు తగ్గించి ఓటు అడగడానికి ప్రజల ముందుకు వస్తానని జగన్ మాయమాటలు చెప్పారన్నారు. మరి చార్జీలు తగ్గించకపోగా 8సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజలను ఇబ్బందుల పాలు చేసింది వాస్తవం కాదని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి పేదల రక్తంతో తడిసిన డబ్బుంటే ఇష్టం ఇప్పుడు మళ్లీ అధికారంలోకి రావడానికి అబద్ధపు మాటలతో మన ముందుకు వస్తున్నారు. పాలించే అర్హత లేని జగన్ కు ఓటు అడిగే హక్కు ఎక్కడ ఉంది.? అని ప్రశ్నించారు. వైసిపి ప్రజాప్రతి నిధులకు ఏ అర్హత ఉందని ప్రజల్లో తిరుగుతున్నారు. ఓట్లు అడిగే నైతిక హక్కు వైసిపి నేతలకు లేదన్నారు. వేసవిలో ఫ్యాను వేసుకో వాలంటే ఇబ్బందులు పడే పరిస్థితి జగన్ తీసుకొచ్చారన్నారు. స్వార్థ పూరిత ఆలోచనలు కలిగిన జగన్ అధికారం చేపట్టాకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దోచుకోబడిందన్నారు. ఎన్నికల స్టంట్లలో భాగంగా వచ్చే నెల 13 పోలింగ్ తేదీ వరకు నుదుటపై అంటించిన స్టిక్కర్ తీయకుండా ప్రజలలో సానుభూతి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తన సిద్ధం బస్సు యాత్రలో విద్యార్థి దీవెన డబ్బులు రాలేదని సీఎం ఎదుట నినదించిన విద్యార్థులను సస్పెండ్ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఎనిమిది లక్షల మంది తమ విద్యా సంస్థల నుండి బదిలీ ధృవపత్రాలు తీసుకోలేక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ప్రజలందరూ జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపడానికి ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్పి శ్రీనివాసులు, శ్రీను యాదవ్, కృష్ణ యాదవ్, తోట వాసు, కరణం సందీప్, రఫీ, శ్రీరామ్ బాబి, గోపి, శివ తదితరులు పాల్గొన్నారు.


పెంచిన విద్యుత్ చార్జీలు బిల్లుతో
ఉరితాడును చూపుతున్న రవి నాయుడు

# విజయవంతంగా ముగిసిన కనెక్ట్- 2 ఫార్మర్ ఆర్గానిక్ మేళా

**- అందరిని ఆకట్టుకున్న తిరుపడి సిరి సంత మన ఊరు కార్యక్రమం**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** మహతి ఆడిటోరియంలో ఏప్రిల్ 20, 21 వ తేదీల్లో రెండు రోజులు పాటు కనెక్ట్ -2 ఫార్మర్(ఎన్జీవో) రైతుల సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కనెక్ట్ -2 ఆర్గానిక్ మేళ ఆదివారం రెండో రోజు విజయవంతంగా ముగిసింది. ఈ మేళాలో దాదాపు 50 స్టాల్స్ ఏపీ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుంచి ఆర్గానిక్ రైతులు తయారుచేసిన ఆర్గానిక్ ఉత్పత్తులను ఈ మేళాలో స్టాల్స్‌గా ఏర్పాటు చేశారు. విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో కనెక్ట్-2 ఎన్జీవో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు బొప్ప శిల్పా మాట్లాడుతూ భారత దేశంలో రోజురోజుకు రసాయనిక పదార్థాలతో తయారుచేసిన పదార్థాలను తినడం వల్ల మనిషి ఆరోగ్య పరిస్థితి రోజురోజుకు క్షీణిస్తుంది అన్నారు. ఈ నేపథ్యంలో ఆర్గానిక్ ఫుడ్స్ తినడం వలన మనిషి జీవన ప్రమాణం పెరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా కనెక్ట్ టు సంస్థను ఏర్పాటు చేసి దేశ ప్రజలకు మంచి ఆర్గానిక్ ఫుడ్ ను



అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయం అంటే తనకు ఎంతో ఇష్టమని రైతు కుటుంబంలో పుట్టిన తనకు ఆర్గానిక్ పంటలను పండించి ఆర్గానిక్ రైతులను మరింత పెంచి దేశ ప్రజలకు మంచి ఆహారాన్ని అందించేందుకు కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దీనిలో భాగంగానే దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా కూడా ఆర్గానిక్ పంటలకు భవిష్యత్తులో మంచి గుర్తింపు తెచ్చేందుకు ఇలాంటి ఆర్గానిక్ మేళాలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలియజేశారు. అనంతరం కనెక్ట్ టు సంస్థ ప్రతినిధులు సభ్యులు కుమార్ సుధీర్ రెడ్డి వంశీ ప్రియా తులసి ప్రవీణ్ భాను రమణ అఖిల పద్మజ రాధిక పలువురు ఆర్గానిక్ ఫుడ్ ఉత్పత్తులు వలన కలిగే లాభాల గురించి వినియోగదారులకు వివరించారు. ఈ సందర్భంగా మొదటి రోజు కషాయాల గంగిరెడ్డి చే ప్రకృతి వ్యవసాయంలో తయారు చేసుకునే కాషాయాల తయారీ, ఐదు రకాల దేశవాళీ వారి బియ్యంతో భోజనము, జె.స్ రెడ్డి చే మిద్దె తోటల వారికి రైతులకు దేశవాళీ పండ్లు పూల మొక్కల గ్రాఫ్టింగ్ పై శిక్షణా కార్యక్రమం డా.సింధు మలర్ చే కంపోస్టింగ్ పై అవగాహన ,రెండవ రోజు విజయరామ్ పండ్ల మొక్కలు వివిధ అంచెల్లో పండించుకోవడం ఐదు రకాల దేశవాళీ వారి బియ్యంతో భోజనం విజయరామ్ ప్రసంగం కొనసాగింపు - దేశవాళీ వరి ప్రాముఖ్యత, ఇంటి దగ్గర పొలము దగ్గర ఇంకుడు గుంతలు ఎలా ఏర్పాటు చేసుకోవాలి? అనే అంశంపై అవగాహన, ప్రకృతివనం ప్రసాద్ ఆరోగ్యమైయిన జీవనశైలి పై ప్రసంగం అందరినీ ఆకట్టు కుంది.

# కబ్జాదారులను ప్రోత్సహిస్తున్న సిఐపై చర్యలు తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సురేంద్రనాథ్ కు చెందిన భూమిని కబ్జాదారులతో కలిసి బాధితులుపై దాడికి పాల్పడిన రేణి గుంట సీఐ మల్లికార్జునపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ నిర్వాహకులు రెడ్డి శేఖర్ రాయల్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేణిగుంట పంచాయతీ కరకంబాడి గ్రామ లెక్క దాకలా 1930, 1931ఖాతాలలోని సర్వేనెంబర్ 170/3ఎ1, 170/3ఎ2 లో 13-1/2 సెంట్ల స్థలాన్ని విశ్వనాథరావు శ్రీనివాసరావు వద్ద నుండి గత ఏడాది ఫిబ్రవరిన తమను ఆశ్రయించిన బాధితుడు సురేంద్రనాథ్ కొనుగోలు చేసి అతని కుమారుడు రోహిత్ కుమార్ పై రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడన్నారు. అయితే సదరు స్థలం వెనుక వైపు ఉన్న నరసింహనాయుడు, వరలక్ష్మి, తోటకూర వెంకట రత్నం, బాలాజీ, జగన్నాథం అనే వ్యక్తులతో కలిసి స్థలాన్ని తమకు విడిచిపెట్టాలని ఒత్తిళ్లు తెస్తుండడంతో గత ఏడాది మార్చిన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయితే సదరు ఫిర్యాదుపై పోలీసులు ఏ చర్యలు తీసుకోలేదన్నారు. ఈనెల ఏప్రిల్ 17వ తేదీన రాత్రి సమయంలో సురేంద్రనాథ్ కు చెందిన స్థలంలో నిర్మించిన షాపులలో సిమెంటు, సిమెంటు రేకులను దించుతుండగా పోలీసులు అడ్డుకొని దురుసుగా ప్రవర్తించారన్నారు. రోహిత్ కుమార్ ను పొట్టి బలవంతంగా జీపులోకి ఎక్కించి పోలీస్ స్టేషన్ కు తరలించారన్నారు. బాధితుడు సురేంద్రనాథ్ మాట్లాడుతూ తాను కొన్న స్థలంను ఎలాగైనా కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఉన్నతాధికారులు స్పందించి కబ్జాదారులను, వారికి సహకరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సావిత్రమ్మ, శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


తమ భూమికి సంబంధించిన పత్రాలు
చూపుతున్న బాధితు కుటుంబ సభ్యులు

## ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు

# సమష్టిగా కృషి చేయాలి

### - కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్



**తడ, సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో 121-సూళ్లూరుపేట నియోజక వర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ హెల్ప్ డెస్కులను, ఈవిఎం ఇంటీరిమ్ స్ట్రాంగ్ రూం తదితర ఎన్నికల సంబంధిత అంశాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తనిఖీ చేసి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024ను ప్రశాంతంగా సజావుగా పారదర్శకంగా నిష్పాక్ష పాతంగా నిర్వహించేందుకు అందరూ సమష్టిగా కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం తడ మండల పరిధిలోని బివి పాలెం సమీప స్టాటిక్ సర్వైవలెన్స్ టీమ్, చెక్‌పోస్ట్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించి పోలీస్, జీఎస్టీ, ఎక్సైజ్ తదితర అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం తడ మండల తాసిల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్ హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. పీ. డబ్ల్యూడి ఓటర్లు, 85 సం.ల పైబడిన వారికి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పలు వసతులను వీల్ చైర్, ర్యాంపు, షేడ్ తదితర అంశాలు, సదరు ఓటర్లకు పోలింగ్ కేంద్రంలో ఇబ్బంది లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా చేస్తున్న ఏర్పాట్లను వివరించి పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి వారి అంగీకారం మేరకు హెూం ఓటింగ్ కు చర్యలు తీసుకోవాలని ఆ మేరకు ఫోటో, వీడియో రికార్డింగ్ ఉండాలని సూచించారు. ఫారం-12 పోస్టల్ బ్యాలెట్లలో పురోగతి ఉండాలని, క్లెయిమ్స్ డిస్పోజల్, ఎపిక్ కార్డులు సంబంధిత ఓటర్లకు పంపిణీలో ఎలాంటి పెండింగ్ ఉండరాదని ఆదేశించారు. సూళ్లూరుపేట పట్టణం నందు ఆర్ఎంఎస్ఎ నిధులతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎం ఇంటీరిమ్ స్ట్రాంగ్ రూంను, రికార్డ్ ను పరిశీలించారు. ఈవిఎం కమిషనింగ్ కు ఏర్పాట్లపై సూచనలు చేస్తూ రాజకీయ పార్టీల సమక్షంలో సిసిటివి, వీడియోగ్రఫీ ఏర్పాటు తో పక్కా బందోబస్తు నడుమ చేపట్టాలని ఆదేశించారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ఏర్పాట్లపై సమీక్షించారు. ఇదే ప్రాంగణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి ఇచ్చే శిక్షణ స్థానాలను ఎంపిక చేసుకుని మాస్టర్ ట్రైనర్లచే పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎన్నికల సామాగ్రి అందిన వాటిని సరిచూసుకోవాలని తెలిపారు. సెక్టర్ అధికారులకు, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర బృందాలకు వాహన ఏర్పాటు చేశామని ఈఆర్ఓ కలెక్టర్ కు వివరించారు. అనంతరం సూళ్లూరుపేట తహశీల్దార్ కార్యాలయం ను సందర్శించి ఈఆర్ఓ చంద్రముని, సయ్యద్ ఇక్బాల్, మునిసిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, డిఎస్పీ తదితర అధికారులతో కలిసి ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా పారదర్శకంగా నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అలాగే ఇరకం, ఇరకంకుప్పం 291, 292 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సన్నద్ధత ప్రణాళికలు ఉండాలని సూచించారు. సెక్టరల్ అధికారులు ఎంత సక్రమంగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తే అంత మంచిగా ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతాయని, వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు ఏర్పాటు, పోలింగ్ సిబ్బందికి ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో షేడ్, త్రాగునీరు, ర్యాంపులు, వీల్ చైర్స్ ఏర్పాటు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అందరు అధికారులు సమన్వయంతో పని చేసి సార్వత్రిక ఎన్నికలు 2024 ను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

## ప్రజల మన్ననలు పొందిన సీఎం

# వైఎస్ జగన్

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**పెనుమూరు మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో ప్రజల మన్ననలు రూపొందుతూ ప్రతి పేదవాడు ఇంటికి ఓ పెద్ద కొడుకుగా ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అలాంటి మహా నాయకుడుని బచ్చా అనడం వాడు లుచ్చాయి ఉంటాడని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం పెనుమూరు మండలంలోని శాతంభాకం పంచాయతీ పరిధిలోని రామాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మనస్తత్వం రాక్షత మనస్తత్వం అని అలాంటి మనసత్వం కలిగిన వ్యక్తి పేద ప్రజలను ఎదగనివ్వడని ఆయన ఎద్దేవా చేశారు. మఠంపల్లి పంచాయతీ పరిధిలోని హరిజనవాడ గ్రామంలోని 18 కుటుంబాలకు ఒక కులాలకు బీగాలు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీ నాయకులకే దక్కిందన్నారు. సమాజంలో ఇలాంటి మనసత్వం కలిగిన వ్యక్తులు చంద్రబాబు తొత్తులై అయి ఉంటారని ఆయన అన్నారు. గ్రామంలో హరిజనవాడను ఎంత చులకనగా చూసి తాగునీరు ఇవ్వకుండా ఇంతగా హింసిస్తున్న వారిపై చట్టరీత చర్యలు తీసుకోవాలని ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో కులం మతం వర్గ విభేదాలు లేకుండా ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు నవ రత్న పథకాలతో పేద ప్రజలను ఆదుకుంటున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కింది అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన కుమార్తె కృపా లక్ష్మి , ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్ప వైకాపా పార్టీ తరఫున పోటీ చేస్తున్నారని తమ పార్టీ గుర్తు ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన రెండు ఓట్లను వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను కొంగులో తొక్కేందుకు తెలుగుదేశం జనసేన, భాజపా కూటమితో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని రాబోవు ఎన్నికల్లో పెత్తందారులకు పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధంలో నేనున్నానంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి కూటమి పార్టీలను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాసముద్రం దయ సాగర్ రెడ్డి, ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ సురేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ యశోద రెడ్డి, మాజీ యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, నూరిశ్వర్ రెడ్డి, సర్పంచ్ జయ చంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు గోవింద్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

## టీడీపీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఘన స్వాగతం



రేణిగుంటలో స్వాగతం పలుకుతున్న శ్రీకాళహస్తి తెలుగు తమ్ముళ్లు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ బీఫాం తీసుకుని తిరుపతి ఎయిర్‌పోర్ట్ కు రావడం జరిగింది, బొజ్జల సుధీర్ రెడ్డికి చిత్తూరు ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు, తదితరులు ఘన స్వాగతం పలికారు.

## పేదరికం నిర్మూలన కోసం సూపర్ సిక్స్ గ్యారంటీలు



**ఓజిలి మేజర్‌న్యూస్:** పేదరికాన్ని నిర్మూలించేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నారని తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు పరసా రాజా అన్నారు. ఆదివారం ఓజిలి మండలం సగుటూరు వీర్లగుణపాడు గ్రామాల్లో ఆయన టీడీపీ నేతలతో కలిసి టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వెలగపల్లి వరప్రసాద్, డాక్టర్ నెలవల విజయశ్రీ లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరసా రాజా మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీలో భాగంగా చెప్పిన సూపర్ సిక్స్ గ్యారెంటీలు ప్రజల్లో బలంగా పాతుకుపోయి ఉన్నాయని, నేడు కూటమికి లభిస్తున్న అపూర్వ స్పందనకు బీజం అక్కడే పడిందని అన్నారు. నిరుపేదలను అభివృద్ధి చేసేలా పూర్ టూ రిచ్, ప్రతి ఇంటికీ రక్షిత త్రాగునీరు, బీసీల అభివృద్ధికి రక్షణ చట్టం, విద్యార్థులకు, యువతకు స్వయం ఉపాధి కోసం, ఉద్యోగాల కోసం యువగళం, రైతులకు తోడుగా అన్నదాత, మహిళల అభ్యున్నతి కోసం మహాశక్తి తదితర పథకాలు రానున్నాయన్నారు. .ఎన్ డి ఎ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరినీ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పరసా పరదేశి, పరసా వెంకటేష్, పరసా గురునాధం, పరసా శివ రాజ్,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కోట, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజును పురస్కరించుకొని శనివారం గూడూరులో టిడిపి సీనియర్ నాయకులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి నారా చంద్రబాబు నాయుడుకి 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు రాజకీయానికే రాజసం తీసుకొచ్చారన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో ఎలా ఉంటుందో చేసి చూపించారు అన్నారు. అలాంటి నాయకులే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరారు. చంద్రబాబు నిండు నూరేళ్ల పాటు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# హామీలను నేరవేర్చాం - జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి





## వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి

**సోమల,మేజర్ న్యూస్:** ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో ఇచ్చిన ప్రతి హామిని నేరవేర్చాం అని మరోక సారి జగనన్నకు అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధితో పాటు సంక్షేమం సాధ్యం అవుతుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని 81 చిన్న ఉప్పరప ల్లె,నంజంపేట ,పొదలగుంటపల్లె, సోమల,ఇరికిపెంట పంచాయ తీలలో సర్పంచులు,ఎంపీటీసీల ఆధ్వర్యంలో జరుగు తున్న ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని పుంగనూరు ని యోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థి పె ద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మునుపెన్న డూ జరగని అభివృద్ధి ఐదేళ్ల ముప్పై ఏళ్లు పెద్దిరెడ్డి ముందుకు తీసుకెళ్లారని తెలిపారు.నవరత్నాల సం క్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి రూ.లక్ష నుంచి 10 లక్షల వరకు లబ్ది చేకూర్చడం జరిగిందని తెలి పారు.ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అందరూ అందరిని కలు పుకొని సమిష్టిగా కృషి చేసి అత్యధిక మెజారిటీతో పెద్దిరెడ్డిన్నను, మిథున్ రెడ్డిలను గెలిపించుకుంటే మ న గ్రామాలు,మన ఊర్లు మరింత అభివృద్ధి చెందు తాయన్నారు..అనంతరం చిన్న ఉప్పరపల్లెలో అనా రోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొంది ఇంటి వద్ద నున్న వైసీపీ కార్యకర్త నంద్యాల మునుస్వామిని పరా మర్శిం మా కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటు ందని అధైర్య పడోద్దని భరోసా కల్పించి ఆరోగ్య పరి స్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏ ఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వర రా వు, సీనియర్ పార్టీ నేతలు నాగభూషణం రెడ్డి,శీలం బాస్కర్,శీలం గణేష్,పీఎల్ఆర్ రాజారెడ్డి, షేక్ బా షా,మొగిళప్పగారి శ్రీనివాసులు, వేముల హరినాథ ,సర్పంచులు శీలం సిద్దులమ్మ,వెంకటరెడ్డి, జయరా ం,రాజేశ్వరి రమణ,రెడ్డప్ప,వైస్ ఎంపీపీ ప్రభా కర ,నేతలు శివమూర్తి,ఝాన్సీల క్ష్మీ,రంగనాయ కులు, సుజాత,గుంజిరమణ,శ్రీరాములు,అడుసుపల్లె సు రేంద్ర,తాతమల్లయ్య,సాంబయ్య,,వెంకటరమణ,షా హీద్,కుమార్ రాజ,కాలనీ శ్రీనివాసు లు,రామకృష్ణ, దశరధయ్య,ఆటో ప్రసాద్,రమణయ్య పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం తనయ ప్రచారం



**నాయుడుపేట (మేజర్‌న్యూస్):**సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలివేటి సంజీవయ్య తనయ కిలివేటి సౌజన్య నా యుడుపేటలో ప్రచారం నిర్వహించారు. 24 వ వార్డులో హోరెత్తిన వైసీపీ ప్రచారం తండ్రి కోసం తనయ సౌజన్య ప్రచారం ఆనందంగా స్వాగతం పలికిన 24వార్డు ప్రజలు. మే 13 తేదీన జరగబోవు రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలో భాగం గా ఆదివారం ప్రచారం నిత్వహించారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలను పేద ప్రజలకు చేరవేయడంలో తన తండ్రి కిలివేటి సంజీవయ్య పాత్ర అమూ ల్యమె నదని ఆమె తెలిపారు. తన తండ్రిని గతంలో రెడు దపాలు గెలిపించినందుకు సూళ్లూరుపేట ప్రజానీకానికి ధన్యవాదములు తెలిపారు. నాయుడుపేట మున్సి పాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో తన తండ్రి పాత్ర ఎంతో ముఖ్య మైందన్నారు. 24వ వార్డులో తన ప్రచారానికి ఇక్కడ ప్రజలు చూపిస్తున్న ఆదరణ ఓటు రూపంలో చూపించి తన తండ్రి సంజీవయ్య ను అఖండ మెజారీ తో గెలిపించాలని ఆమె కోరారు.ఆమె వెంట కామిరెడ్డి రాజరెడ్డి, ఛైర్పర్సన్ కట కం దీపిక, వైస్ ఛైర్మెన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, కౌన్సిలర్ దారా రవి, చంద్రా ఒడ్డి,సరిత,అశోక్, నాయకులు కటకం జయరామయ్య, మల్లిఖార్జురెడ్డి పేట చంద్రారెడ్డి భాస్కరరెడ్డి, భావన, టెక్సమో ప్రదీప్,ముత్యాలురెడ్డి,కన్మని, మో హన్, జరీనా రాఘవరెడ్డి, శరత్,ఇమానియల్,వైసీపీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# భీఫామ్ అందుకున్న గాలి భాను ప్రకాష్



**పుత్తూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అది నేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నగరి నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఉ మ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ బీఫామ్ ను అందుకున్నారు. విజయవాడలో ఆదివారం జరి గిన కార్యక్రమంలో భాను ప్రకాష్ బీఫామ్ ను అం దుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అ ందరి సహకారం, సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో నగరి లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగు రవేస్తామన్నారు.

# శ్రీ శ్రీ శరవణభవ మల్లికాంబ ఆశ్రమం వారి మెగా వైద్య శిబిరం

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట ము న్సిపాలిటీ పరిధిలోని షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతంలో ఉన్న శ్రీ శ్రీ శరవణ భవ మల్లికాంబ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి మరియు ప్ర ముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ రంగ నాథ్ శ్రీమతి శ్రీలక్ష్మి మరియు తెలుగు యువత జి ల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ మరియు పనమ నాలజిస్ట్ వైద్య నిపుణులు సుమిత్ర కృష్ణ, మరియు అమాస కుటుంబ సభ్యులు మెగా వైద్య శిబిరాన్ని ని ర్వహించారు. ఈ వైద్య శిబిరంలో చెన్నై శంకర్ నేత్రాలయ వైద్య నిపుణురాలు వెంకట ముని కంటి పరీక్షలు నిర్వహించారు అదేవిధంగా నెల్లూరు చెంది న హోమియో వైద్యులు రంగనాథ్ మరియు శ్రీ ల క్ష్మీ, ఆయుర్వేద హోమియో వైద్య పరీక్షలు నిర్వహి ంచి భక్తులకు హోమియో మందులు అందజేశారు అదేవిధంగా పెనమనాలజిస్ట్ డాక్టర్ సుమిత్ర కృష్ణ



భక్తులకి వైద్య సలహాలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలోసుమారు 150 మంది పైగా ప్రజలు పా ల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారు. మరి యు ఆశ్రమ నిర్వాహకులు అమాస శివ నారాయణ రామ్ నారాయణ అమాస కుటుంబ సభ్యులు వైద్య శిబిరంలో వచ్చే వారికి అన్నదానం ఏర్పాటు చేశారు.

# మంచితనానికి మారుపేరు కిలివేటి సంజీవయ్య

## నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**మే 13 వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల ప్రచారం లో సుళ్ళూరుపేట శాసన సభ్యునిగా మంచికి మారుపేరుగా నిలిచిన కిలివేటి సంజీవయ్యను మరియు తిరుపతి ఎంపీగా అభివృద్ధి కోసం తపించే మద్దెల గురుమూర్తి లను ఫ్యాన్ గుర్తు పై మీ అమూల్య మైన ఓటు వేసి అత్యధి మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ నాయుడుపేట పట్టణంలో ప్రచారం నిర్వ హించారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ చెం దేటి విజయమ్మ తో కలసి నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. ఈ ప్రచారం లో ఇంటింటికి తిరుగుతూ గత ఐదు సంవత్సరముల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో పేదల అభివృద్ధికి చేపట్టిన వివిధ రకాల పథకాలను గురించి వివరిస్తూ నాయుడుపేట అభివృద్ధికి ఎంతో కృషి చేసిన సంజీవయ్య పరిపాలన దక్షతను తెలియజేస్తూ మరొక మారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయు డుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ కౌన్సిలర్ చెందేటి విజ యమ్మ మొదలగు నాయకులు, గృహసారధులు, బూత్ కన్వీనర్లు, పాల్గొన్నారు

# టిడిపి అభ్యర్థిగా బీ ఫాం అందుకున్న నెలవల విజయశ్రీ

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట ని యోజకవర్గ టిడిపి అభ్యర్థిగా ఆదివారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో చంద్రబాబు నా యుడు చేతుల మీదుగా నేలవల విజయశ్రీ బి ఫా రం తీసుకున్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో అ భ్యర్థులకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బి ఫారం ఆదివారం అందజేశారు. ఈ స ందర్భంగా చంద్రబాబు నాయుడు బీఫామ్ తీసు కున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రా నున్న ఎన్నికలలో విజయ దంకా మోగించి తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.



# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని స్వ ర్ణముఖి నది నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను స్థానిక ఎస్సై కె.శ్రీకాంత్ పట్టుబట్టారు.కలవకూరు గ్రామ రెవిన్యూ అధికారి వంశీ కృష్ణా ఇచ్చిన ఫిర్యాదు మేర కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.ఈ సందర్బంగా ఎస్సై మా ట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకని తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకు ంటామని వారు తెలిపారు.

# సారా తయారీ స్థావరాలపై దాడులు

**సోమల,మేజర్ న్యూస్:** సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించినట్టు సో మల ఎస్ఐ వెంకట నరసింహులు ఆదివా ర ం తెలిపారు. పేగలవారిపల్లి పరిధిలోని గు ండు మీద గుండు వంక వద్ద సారా తయారు చేస్తున్నట్టు సమాచారం అందడంతో సిబ్బం దితో కలిసి దాడులు చేశామన్నారు. సారా తయారీ కోసం సిద్ధం చేసిన 750 లీటర్ల ఊట ధ్వంసం చేసినట్లు చెప్పారు. 25 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కే సు నమోదు చేసినట్టు వెల్లడించారు.

## 4న కాంగ్రెస్ అభ్యర్థి

# బివిఎం శివశంకర్ నామినేషన్

**పలమనేరు, మేజర్‌న్యూస్:**

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఆదివారం సాయంకాలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి వి ఎం శివశంకర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాం గ్రెస్ పార్టీ 50 వేల ఓట్లతో గెలుపొందడం ఖాయమని జో ష్యం తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ మండల కేం ద్రాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజల వద్ద నుండి విశేష స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో మండలాల్లో త్రాగునీటి సమస్య డ్రైనేజీ రోడ్ల సమస్యలుమొదలగు సమస్యలను ఆయన దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. తాను అధికారం చేపట్టిన వెంటనే 2500 కోట్లు తో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు వె చ్చిస్తానన్నారు. అదేవిధంగాకాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరూ సొంతగూటికి చేరుకోవాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పా ర్టీ అనేది ప్రతి ఒక్కరి పార్టీ అని తెలిపారు. కొత్తపల్లి మం జునాథ్ సహకారంతోనే తనకు కాంగ్రెస్ దక్కిందన్నారు. త్వరలోనే ఏపీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పలమనేరు పట్టణానికి రానున్నారు. ఆరోజు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తానన్నారు. ఇన్ని రోజులుకాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేనందువలన ప్రజల సమస్యలనుఎవరికి తెలపాలి.అని ఎదురుచూస్తున్నారు. మీరే మా దేవుడు అంటూ గ్రామాల్లోని ప్రజలుకొనియాడు తు న్నారు.ఈ కార్యక్రమంలో నాగరాజ్, ఫైరోజ్, దొరస్వామి, సుబ్రహ్మణ్యం, సుధాకర్, సిపిఐ నాయకులుసుబ్ర హ్మణ్యం,మంజునాథ్,పాల్గొన్నారు.

# వైష్ణవిమాత దేవాలయం లో ప్రత్యేకపూజలు

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)...**పుదిపట్ల లోని వైష్ణవి మాత ఆలయాన్ని సందర్శించిన మహిళలు సందర్శిం చారు: ఆదివారం అమ్మవారి దర్శనార్థం వచ్చిన వారిని ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి ప్రధాన అర్చకురాలు శ్రావణిలు సాదరంగా ఆహ్వానించి వై ష్ణవి మాత దర్శన భాగ్యం కల్పించారు మహాశక్తి స్వరూపిణి అయిన వైష్ణవి మాత స్వయంభుగా వెలసిన కారణంగా దేవత ఆలయంలో మహిమలు ఉంటాయని విశేష పూజలు నిర్వహించారు అనంతరం పంచలింగాల ఆలయాన్ని సందర్శి ంచారు.



# చారాలలో ఊపందుకున్న ప్రచారం



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:**మండలం లోని చారాల గ్రామపంచాయతీ ఓదుల పేట లో వై.కా.పా ఆద్వర్యం లో ఇంటింటి ప్రచారం ప్రారంబించారు. ఈ సందర్బ ముగా జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు మాట్లాడుతూ మన జగనన్న పాల నలో నవరత్నాలను శృష్టించి, సంక్షేమ ఫలాలు ఎప్పుడు రాలేదని,మన కుటు ంబానికి మంచి జరిగి ఉంటేనే మనం జగనన్నకు అండగా నిలబడుదాం అని ,రైతుభరోసా,అమ్మఒడి,చేయూత,విద్యాదీవెన వంటి పథకాలు,అలాగే అవ్వతాతలకు పించను ప్రతి నెలా ఇంటివద్దకే వాలంటీర్లు తెచ్చిఇస్తున్నారని ఈ రోజు మన పిల్లలు మంచిగా ఇంగ్లీషు మీడియం చదువుచున్నారు అంటే కార ణం జగనన్నే అని, ఆయన అన్నారు.కావున రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రెం డు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అసంబ్లీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని,పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాథా కృష్ణారెడ్డి,రమణా రెడ్డి, ఐరాల ుబ్రమణ్యం,రవికుమార్,జంగాల పల్లి వెంకట్రమణ,ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి,జంగాలపల్లి రవి,శంకరప్ప ,సుబ్రమణ్యం,కురప్పల్లి పెద్దరెడ్డెప్ప,బండమీద రమణ,యం.పి.టి.సిలు మాజీ యం.పి.టి.సిలు,వార్డు మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న ప్రచారం



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:**
మండలం లోని చారాల గ్రామపంచాయతీ ఓదుల పేట లో వై.కా.పా ఆద్వర్యం లో ఇంటింటి ప్రచారం ప్రారంబించారు. ఈ సందర్బముగా జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు మాట్లాడుతూ మన జగనన్న పాలనలో నవరత్నాలను శృష్టించి, సంక్షేమ ఫలాలు ఎప్పుడు రాలేదని,మన కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే మనం జగనన్నకు అండగా నిలబడుదాం అని ,రైతుభరోసా,అమ్మఒడి,చేయూత,విద్యాదీవెన వంటి పథకాలు,అలాగే అవ్వతాతలకు పించను ప్రతి నెలా ఇంటివద్దకే వాలంటీర్లు తెచ్చిఇస్తున్నారని ఈ రోజు మన పిల్లలు మంచిగా ఇంగ్లీషు మీడియం చదువుచున్నారు అంటే కారణం జగనన్నే అని, ఆయన అన్నారు.కావున రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అసంబ్లీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని,పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాథాకృష్ణారెడ్డి,రమణా రెడ్డి, ఐరాల సుబ్రమణ్యం,రవికుమార్,జంగాల పల్లి వెంకట్రమణ,ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి,జంగాలపల్లి రవి,శంకరప్ప ,సుబ్రమణ్యం,కురప్పల్లి పెద్దరెడ్డెప్ప,బండమీద రమణ,యం.పి.టి.సిలు మాజీ యం.పి.టి.సిలు,వార్డు మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**కోట,మేజర్ న్యూస్**

కోట మండల పరిధిలోని విద్యానగర్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కూరపాటి గిరిబాబును శుక్రవారం ఎస్సై నాగబాబు అరెస్టు చేశారు. ఈయన వద్దనుండి 10 క్వార్టర్ బాటిల్స్ ను పట్టుకొని కేసు నమోదు చేశారు.

## గాయపడిన మహిళ ఈశ్వరమ్మ చికిత్స పొందుతూ మృతి

**రామచంద్రపురం,మేజర్ న్యూస్** ...రామచంద్రపురం మండలం అనుపల్లి పంచాయితీ నెమలగుంటపల్లి గ్రామంలో ఈనెల 5, తేదీన రెండు కుటుంబాల మధ్య పాత కక్షలతో ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలో ఈశ్వరమ్మ (70 ) తీవ్రంగా గాయపడింది స్థానికులు ఆమెను 108 వాహనంలో తిరుపతి రుయాకు తరలి ంచారు చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది ఎస్సై చిరంజీవి పుటాహుటిన రుయా హాస్పిట ల్,చేరుకొని శవ పంచినామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రుయా హాస్పిటల్, వైద్యులు శవ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు నిందితులు బోడి రెడ్డి భాస్కర్ రెడ్డి బోడి రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, బోడి రెడ్డి పెద్ద



స్వామి రెడ్డి, ధనమ్మ సుందరమ్మ, గిరిబాబు రెడ్డి, నింది తులను ఎస్సై చిరంజీవి సమక్షంలో కస్టడికి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో పోలీసులు పతిష్ట బందోబస్తు పెట్టి ఎటువంటి అవాం తరాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## నాయీ బ్రాహ్మణ సాధికారత చంద్రన్నకే సాధ్యం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్** :భారతీయ సమాజంలో ప్ర త్యేక స్థానం కలిగిన వెనుకబడిన కులంగా గుర్తిం పబ డిన నాయీ బ్రాహ్మణుల సాధికారత చంద్రన్నకే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీ య అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల వి డుదల చేసిన బిసి డిక్లరేషన్ లో నాయీ బ్రాహ్మణుల స ంక్షేమం, అభివృద్ధికి ప్రకటించిన హామీ లను వివరిస్తూ శ్రీకాళహస్తి పట్టణంలోని నాయీ బ్రాహ్మణులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు.రాబోయే శాసనసభ ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి బలపరచిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఓట్లు వేసి అఖండ విజయాన్ని అందించమని పట్టణంలోని నాయీ బ్రాహ్మణులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ ఏ గోపి, కో కన్వీనర్ డి కృష్ణమూర్తి, మహే ంద్ర, రమేష్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుమూరులో దొంగ హల్ చల్





**పెనుమూరు,మేజర్‌న్యూస్.**.మండల కేంద్రమైన పెను మూరులోశనివారం అర్ధరాత్రి మండల కేంద్రమైన బ్రాహ్మణ వీధిలో ఓ దొంగ హల్ చల్ చేసిన సంఘటన చోటుచేసుకుంది . స్థానికుల కథను మేరకు వేళాలున్నా యి శనివారం రాత్రి పెనుమూరులోని బ్రాహ్మణ వీధిలో ఓ ఇంటిలో ఆరు బయట నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును అపహరించేందుకు ప్రయత్నిం చాడు. వెంటనే కుటుంబ సభ్యులు మేల్కొని అరవడ ంతో పారి పోయాడు. అలాగే మరో ఇంటిలో కూడా చోరీకి ప్రయత్నించి అక్కడ కూడా విప్లవం కావడంతో అక్కడనుండి పరారయ్యాడు. ఈ చోరీయత్ంలో ఆ వీధిలో ఉన్న సిసి కెమెరాలు బంధించడం జరిగింది. ఈ విషయమై పెనుమూరు పోలీసులకు వృద్ధురాలు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## కూటమి అభ్యర్థులకే బ్రాహ్మణుల మద్దతు: అజయ్ కుమార్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చే బాధింపబడ్డ బ్రాహ్మణులందరం కలిసి కూటమి అభ్యర్థులకే మద్ద తుగా నిలవాలని నిర్ణయించుకున్నామని బ్రాహ్మణ సంఘాల నాయకుడు కొ త్తపల్లి అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బ్రాహ్మణ సంఘం నేతలతో కలిసి ఆయన మా ట్లాడారు. గత టిడిపి ప్రభుత్వ హాయంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులకు రుణాలు ఇచ్చి వారి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆ బ్రాహ్మణ కా ర్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెజారిటీ బ్రాహ్మణ సంఘాల సభ్యులందరూ ఏకతాటిపై ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలవాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం నేతలు రాంప్రసాద్, వెంకటరామరాజు, దుర్గాప్రసాద్, మురళీ శర్మ, చక్రపాణి, చిత్రపు హనుమంతరావు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పోలీసులు సూచిం చారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాల ప్రాంతాలలో ఓటు హక్కు పై ప్రజలకు అ వగాహన కల్పిస్తూ పోలీసులు ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ నాగేంద్రబాబు, బిఎస్ఎఫ్ ఎస్సై జి.సి. ఘోష్ ఆధ్వర్యంలో సాయి నగర్, కేశవాయన గుంట, ఆంధ్ర బ్యాంక్ కాలనీ ప్రాంతాలలో బిఎస్ఎఫ్ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అలాగే బాలాయపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకటగిరి సర్కిల్ సీఐ సంగ మేశ్వర రావు, బాలాయపల్లి ఎస్సై మహబూబ్ సుభాని, బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ ఉ మారాం ఆధ్వర్యంలో కయ్యూరు, వెంగమాంబ పురం, కడగుంట గ్రామం, కడు గుంట ఎస్సీ కాలనీ, కడగుంట ఎస్టీ కాలనీ గ్రామాల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో బిఎస్ఎఫ్ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి గ్రామస్థులతో సమావేశమై ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్, బాలాయపల్లి పోలీస్ స్టేషన్ల సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలతో అందరికీ సంక్షేమం

**కోట, మేజర్ న్యూస్:**వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ విజయానికి పాటుపడి గూడూరు టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఆదివారం కోట పట్టణ పరిధిలోని ఎన్ సి ఆర్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై వైసిపి ప్రభుత్వం అధిక పన్నులు వేస్తూ నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ ఆర్థిక భారాన్ని మోపిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ధరలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి పేదల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిల్ల రాధాకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు షేక్ సంశుద్దీన్, దారా సురేష్, బాబు ,కోకర్ల మధు యాదవ్ బీసీ నాయకులు కందల బాలకృష్ణ యాదవ్, నందన్ మోహన్, మహిళా నాయకురాలు సిద్ధపరెడ్డి పోలమ్మ ,తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టూ వీలర్స్ మెకానిక్ వారి కుటుంబ సంక్షేమమే సంఘం లక్ష్యం

**- మూడు నెలల తర్వాత బాధిత మెకానిక్స్‌కు పూర్తి వైద్యం ఉచితం**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పరిధిలోని టూ వీలర్స్ మెకానిక్స్ బాధిత వారి కుటుంబ సభ్యుల సంక్షేమమే నని తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి స్పష్టం చేశారు. సంఘం నెలవారి సమావేశంలో భాగంగా తిరుపతిలో సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి టూ వీలర్స్ మెకానిక్స్ బాధ్యత వారి కుటుంబ సభ్యుల అభివృద్ధి లక్ష్యంగా అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. దీనిలో భాగంగా మొదటగా టు వీలర్స్ మెకానిక్స్ ఎవరైనా యాక్సిడెంట్ గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లయితే వారికి పూర్తిస్థాయిలో అసోసియేషన్ తరపున ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క కార్పొరేట్ ఆసుపత్రిని ఎంచుకొని మెరుగైన వైద్యం పేషంట్ కి ఇచ్చేందుకు సంఘం కసరత్తు మొదలుపెట్టిందని గుర్తు చేశారు. అంతేకాకుండా టూ వీలర్స్ కి రుణ సదుపాయం అందే విధంగా మరిన్ని సౌకర్యాలను ప్రభుత్వ నుండి ఇప్పిచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మునిరెడ్డి తో పాటు వైస్ ప్రెసిడెంట్ – ప్రభు ,కార్యదర్శి – జలంధర్, జాయింట్ సెక్రటరీ – గురు ఆచార్య, కమిటీ ఇంచార్జి – సోమశేఖర్ ,కమిటీ సభ్యులు– కేశవ, జాకీర్, ,రాము ,మురగ నాగరాజు ,సీను తదితరులు పాల్గొన్నారు.

## చల్లాకు మద్దతుగా టీడీపీ నేతల ప్రచారం



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** పుంగనూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి, పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా పుది పట్ల పంచాయతీలోని గ్రామాలలో చల్లా బాబు సోదరి వీణారెడ్డి, మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఎన్ డి ఏ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రైతు పంటకు గిట్టుబాటు ధర, రైతు భరోసా సంవత్సరానికి రూ .20000లు, మహిళలకుఆర్టీసీ ఉచిత ప్రయాణం, మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితం ఇంటింటా పార్టీ సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎన్డీఏ అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు.

## కోటలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కర్యాలయం పరిధిలోని కోట గ్రామంలో నాని వ్యక్తి దాదరాయిగుంట సమీపంలో ఆదివారం అక్రమంగా మద్యం కలిగి ఉండదంతో అతన్ని సెబ్ వారుఅరెస్ట్ చేశారు నాని అక్రమంగా మద్యం అమ్ముతుండగా సమాచారం మేరకు వాకాడు సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ దేవర శ్రీనివాసులు దాడి చేసి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సెబ్ కార్యాలయం పరిధిలో ఎన్నికల ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘించి అక్రమంగా మద్యం బాటిల్ అమ్మినా నేరమని తెలిపారు, బెల్ట్ షాపులలో మద్యం అమ్ముతున్న చోట వారి పేరును తెలియపరిచిన వారి పేరు ను గొప్యం గా ఉంచి , వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొంటామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై జయరావు, హరి, మునిరాజు తదితరులు ఉన్నారు.

### అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో

## కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి**



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నగిరి నియోజవర్గం నింద్ర మండలంలో ఇరుగువాయి, జి ఎన్ కండ్రిగ, బిజి కండ్రిగ, ఆరూరు, కైపాకం, పాదిరి, కళియంబాకం, అత్తూరు,ఒరూరుపేట, ఎం అగరం, కచరవేడు,నెట్టేరి గ్రామాలలో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి రాకేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్ బాబు,ఉదయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, కైలాసం, పరంధామన్, పుహలేంది, పీసీసీ సభ్యులు నటరాజ మొదలియార్,చిరంజీవి రెడ్డి, ఎస్ సి నాయకులు రత్నం,నగిరి రూరల్ ప్రెసిడెంట్ కుమార్,పుత్తూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోహితరాజు,రజనీ దేశప్ప,శివ,దివాకర్,ప్రభాకర్ ,వెంకటేష్,మహేష్,హరీష్,చిన్ని,సతీష్ రాజా,దేవ, సెందిల్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యం

**- పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇంచార్జ్ గంజి మాధవయ్య**



**పుత్తూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామాల అభివృద్ధి ప్రజలకు సంక్షేమం అందుతుందని పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇంచార్జ్ గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం గోపాలకృష్ణ పురం కు చెందిన మాజీ వైస్ సర్పంచ్ రామయ్య వార్డు మెంబర్ సురేష్ మరియు వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాధవయ్య మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తానే సూపర్ సిక్స్ అనే భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాలలో మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి తెలుగుదేశం పార్టీ మరియు భాను ప్రకాష్ శ్రమిస్తారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని వాపోయారు. ఉన్న ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా గాలి భాను ప్రకాష్ ని, ఎంపీగా దగ్గుమళ్ల ప్రసాద్ రావు ని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేసారు. వైసిపి నుంచి మాజీ వైస్ సర్పంచ్ ఇ.రామయ్య, వార్డు మెంబర్ ఇ.సురేష్, వైసీపీ కార్యకర్తలు. టి.చిన్ని, పి.కాంతారావు, టి.నైనప్ప, ఏ.అశోక్, ఏ.కనకయ్య, కే.మురగయ్య, కే.మణి, నాధముని, టి.రాంప్రసాద్ టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ టిడిపి అధ్యక్షుడు డి.రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఏ.బాలాజీ, టీడీపీ నాయకులు పాండురంగయ్య, చిన్నా, గంగాకుమార్, గంగయ్య, మునిలక్ష్మమ్మ, కన్నయ్య, హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు రోటరీ చే మౌలిక సదుపాయాలు

**గూడూరు, మేజర్‌న్యూస్ :** గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి రోటరీ క్లబ్ సభ్యులు, లిబర్టీ స్టెల్స్ జనరల్ మేనేజర్ బి రమేష్ బాబు సంయుక్తంగా ప్రసూతి వార్డుకు 10 సీలింగ్ ఫ్యాన్స్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆర్తో విభాగానికి ఆర్తో పరికరాలు కూడా రోటరీ సభ్యుల సహకారంతో ఇవ్వడం జరిగింది. రోటరీ వైస్ ప్రెసిడెంట్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ గవర్నమెంట్ హాస్పిటలకు అంతకు మునుపు కూడా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చాలా సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు .ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యాం యాదవ్ మాట్లాడుతూ పై రెండు సేవా




కార్యక్రమాలకు మా రోటరీ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో నిర్వహించడం జరిగిందని తెలిపిన అదేవిధంగా ఈ గవర్నమెంట్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశాన్నిచ్చినటువంటి సూపర్డెంట్ డాక్టర్ షారీనా ఇన్చార్జి సూపర్డెంట్లు డాక్టర్ రాజాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. భవిష్యత్తులో ఈ హాస్పిటల్ కి మౌలిక సదుపాయాలు ఏదైనా అవసరమైనచో మా క్లబ్ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని ఆ కార్యక్రమాలను చేసేందుకు ముందుంటామని తెలిపారు. సీనియర్ లోటేరియన్ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు సేవ చేసే దానికి మా రోటరీ క్లబ్ ఏప్పుడు ముందుంటాదని అందులో భాగంగానే ఈరోజు ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని తెలిపారు. ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ రాజా మాట్లాడుతూ ఈ గవర్నమెంట్ హాస్పిటల్ కి భవిష్యత్తులో మీ రోటరీ క్లబ్ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రెసిడెంట్ తిరుమూరు సురేష్ రెడ్డి, ఆర్తో డాక్టర్ రాఘువేంద్ర, డాక్టర్ మధుసూదన్, సీనియర్ రొటేరియన్ దశరథ రామ్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యామ్ యాదవ్, సెక్రెటరీ శ్రావణ్ కుమార్, రొటీరియన్స్ బాలకృష్ణ రాజు , జిజి నాయుడు , టీ.వీ .రవికుమార్, జగదీష్ నాయుడు, బలరాం రెడ్డి ,మౌలాల ,వైద్య సిబ్బంది మరియు నర్సులు పాల్గొన్నారు.

## ఆదివారమైతే అక్రమనిర్మాణాలు
## కన్నెత్తి చూడని దేవాదాయ శాఖ అధికారులు!

**చౌడేపల్లి, మేజర్ న్యూస్::** పట్టణంలోని కాశీవిశ్వేశ్వర స్వామి మాన్యం, వేణుగోపాల స్వామి మాన్యాలు ఎన్ని ఉన్ననూ నిత్య కైకర్యానికి నోచుకోవడం లేదు.వీటి సాకులో పట్టణం లో గల ఒక పేరుమోసిన రాజకీయ నాయకుడు ఈ స్థలం మాదేనని మాకు గత మూడువందల సంవత్సరాలనుండి అనుభవం ఉందనిఏవో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించుకొని ఆక్రమించుకుంటున్నారు.అంతెందుకు ఈ మధ్యకాలం లో దేవాదాయ భూములలో అక్రమ నిర్మాణాలు అని వార్తరాశాడని ఒక విలేకరిని ఇక్కడికొస్తే నరికేస్తాం అంటూ బెదిరించిన సందర్బాలు ఉన్నాయి.అంతే కాకుండా అక్రమ నిర్మాణాలను కేవలం ఆదివారము మాత్రమే నిర్మిస్తారు.ఎందుకంటే ఆ రోజు శలవు కాబట్టి అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరుకాబట్టి.ఈ తరహా లో ఈ మధ్య ఒక సంఘటణ జరిగితే అక్రమ నిర్మాణానికి అడ్డుళస్తున్నాడని జర్నలిస్టును కులం పేరుతో ధూషిస్తే అప్పుడు పోలీస్టేషన్ లో పిర్యాదు చేస్తే అక్కడికి వచ్చిన ఆక్రమణ దారుడు మాకు దేవాదాయ శాఖ నుండి అన్ని అనుమతులు ఉన్నాయని,నిర్మాణానికి కూడా దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడినామని చెప్పడం గమనార్హం.ఐతే మీ అనుమతి పత్రాలు చూపేవరకు సదరు స్థలం లోకి ఎవరూ ప్రవేశించకూడదు అని స్థానిక పోలీసులు తెలియజేసినప్పటికి ఆక్రమణ దారుడైన ఉమాపతి ఆదివారం సదరు స్థలం లోకి ప్రవేశించి అక్రమ కట్టడం చేపట్టారు.దీనిపైన సదరు విలేకరి తాహాశిల్దార్ కి చరవాణి లో వివరించగా ఆక్రమణదారుడు నిర్మాణము ఆపివేయడం జరిగింది.ఐతే సదరు ఆక్రమణ దారుడివద్ద గల అనుమతి పత్రాలు భహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనాఉందని ప్రజలు వాపోచున్నారు. ఆక్రమణ దారులు తమ రాజకీయ అండదండలతో ఈ అక్రమ నిర్మాణానికి మద్దతు ఇస్తున్నారు.వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుచున్నారు.



### సీఎం జగనన్న..

# నవరత్నాలతో నవ శకానికి నాంది

**ప్రజల గడప వద్దకే ప్రభుత్వ పథకాలు అందించేందుకే.. ఆదర్శవంతమైన వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు**

**చంద్రగిరి ప్రజల ఆత్మబంధువు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి**

**అభివృద్దిలో చంద్రగిరి రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా... మీ ఓటుతో ఆదరించండి.. అందుబాటులో ఉంటా**

**మన ఊరికి.. మన మోహిత్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో.. ద**

**తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**





**చంద్రగిరి మేజర్ న్యూస్ ...** దేశంలో ఎక్కడా లేనివిధంగా నవరత్నాలతో రాష్ట్రంలో నవశకానికి సీఎం జగన్మోహన్ రెడ్డి నాంది పలికారు.. గడిచిన ఐదు దశాబ్దాల కాలంలో జరగని అభివృద్ధి, సంక్షేమం వైసిపి ప్రభుత్వంలో జరిగిందని పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనకు ముందు తరువాత జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి చరిత్రలో చెప్పుకునే స్థాయిలో పాలన కొనసాగించారని తెలియజేశారు. ఆదివారం మన ఊరికి.. మన మోహిత్ కార్యక్రమంలో భాగంగా సప్తగిరికాలనీ, రణధీరపురం పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యువత భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం లభించింది. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా బైక్ నడిపి యువతలో ఉత్సాహాన్ని నింపారు. ఇంటింట ప్రచారంలో భాగంగా ప్రజలు నీరాజనాలు పలికారు. జ జగన్, మోహిత్ రెడ్డి నాయకత్వం వర్థిల్లాలి అంటూ నినాదాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు హోరెత్తించారు. ప్రజలు మంగళ హారతులు పలుకుతూ పూల వర్షం కురిపించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. సప్తగిరికాలనీ, రణధీరపురంలో పబ్లిక్ మీటింగ్ లో ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోనే ఏపీ అగ్రభాగాన కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వం తిరిగి రావాలని స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడకెళ్లినా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఇందుకు నిదర్శనం అన్నారు. నవరత్నాల పథకాలను ఇంటింటికి అందించేందుకు వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చిన ఆదర్శ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రంలో ఏ నియోజ కవర్గంలో నైనా ఏదేని ప్రజా ప్రయోజన కార్యక్రమం చేపట్టాలంటే.. ముందుగా చంద్రగిరిలో ఎలా చేశారో తెలుసుకొని.. ఇతర ప్రాంతాలలో చేపట్టాల్సిన పరిస్థితిని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒక ప్రత్యేక నియోజకవర్గంగా తీర్చిదిద్దారని కొనియాడారు. వరదలు వచ్చినా, కరోనా వంటి విపత్కర పరిణామాలు ఎదురైనా ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా.. ఎదురు నిలిచి సాయం చేయగలిగే ధైర్యశాలి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒక్కరే అని ప్రశంసించారు. ఈ పరిణామాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. చంద్రగిరి ప్రజల ఆత్మబంధువైన నా తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆశయాలను, ఆదర్శాలను పుణికిపుచ్చుకుని ప్రజాక్షేత్రంలో ప్రజల అభిమానాన్ని చూరగొంటానని ధీమా వ్యక్తం చేశారు. యువకుడిని, తండ్రి నుంచి నేర్చుకున్న అనుభవం అపారమైంది.. నిస్వార్థంగా ప్రజాసేవ చేయగల విద్యాపరిజ్ఞానం ఉందన్నారు. వైసిపి అభ్యర్థిగా చంద్రగిరి అసెంబ్లీ నుంచి అవకాశం కల్పిస్తే.. కనీవినీ ఎరుగని రీతిలో చంద్రగిరి అభివృద్ధికి కృషి చేస్తాను.. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో ఓటమి చెంది.. నాలుగున్నర సంవత్సరాల కాలం కనిపించలేదన్నారు. నేడు ఎన్నికలు సమీపించడంతో ప్రజలను మభ్యపెట్టేందుకు చిత్తూరు నుంచి విచ్చేశారని తెలిపారు. ఆయన మాటలకు మోసపోవద్దని హితవు పలికారు. సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీలో 101 అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలియజేశారు. ఈ పనులను గాను రూ. 8.36 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. అలాగే రణధీపురం గ్రామపంచాయతీలో 76 అభివృద్ధి పనులు చేపట్టగా రూ. 7.38 కోట్లు వెచ్చించామని వెల్లడించారు. సప్తగిరి కాలనీలో దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించామని తెలియజేశారు. అభివృద్ధి నిరంతరంగా కొనసాగుతుందన్నారు. జగనన్నను సీఎం గా చేసుకునేందుకు సిద్దమా.. అంటూ నినదించారు. అందుకు అదే జోరుగా ప్రజలు సిద్ధమంటూ తమ మద్దతును తెలియజేశారు. మన గుర్తు ఫ్యాన్ గుర్తు అంటూ తెలియజేశారు. 22ఎ కింద నిషేధిత జాబితా నుంచి మినహాయింపునకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవ తీసుకున్న అంశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు రజాక్, లక్ష్మీనారాయణ, మల్లెమొగ్గల ఉమాపతి, ఇతర వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సమిష్టిగా పనిచేద్దాం ...

# పులివర్తి నానిని గెలిపిద్దాం

**రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు దిక్సూచి**

**యువతా మేల్కోండి...... టిడిపికి అండగా నిలవండి ...ఆత్మీయ సమావేశంలో డాలర్ దివాకర్ రెడ్డి**





**చంద్రగిరి , మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ పులివర్తి నాని గెలుపుకు సమిష్టిగా కష్టపడి పనిచేసి గెలిపిద్దామని టిడిపి నేత, డాలర్స్ గ్రూపు అధినేత డాలర్ దివాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం తిరుపతి రూరల్ మండల పరిధిలోని కాలూరు కూడలిలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో టిడిపి జనసేన బిజెపి నాయకులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక దిక్సూచి లాంటి వ్యక్తిని, యువత మేల్కొని టిడిపికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పదేళ్ల చెవిరెడ్డి పాలనలో చంద్రగిరి నియోజకవర్గం 20ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం....భూకబ్జాలు మట్టి,ఇసుక,మాఫియా,భూ కబ్జాలు ఎక్కువ అయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ.. నేను కూడా రెడ్డి కులస్థురాలుని రెడ్డి కులస్తులు అందరూ కూడా గొప్ప మనసుతో నా భర్త పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నానిని ) మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దేవర మనోహర్ మాట్లాడుతూ చంద్రగిరి కోటపై టిడిపి జెండా ఎగరవేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపి కన్వీనర్ పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ ఎన్నికలలో అక్రమాలకు పాల్పడితే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలని కోరారు. పోలింగ్ రోజున ప్రతి కార్యకర్త పోల్ మేనేజ్మెంట్ ను సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పులివర్తి వినిల్ మాట్లాడుతూ మా కుటుంబం చంద్రగిరి నియోజకవర్గానికి లోకల్..... మీకందరికీ అందుబాటులో ఉంటాం...మా నాన్నను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి యువత భారీ సంఖ్యలో టిడిపి పార్టీలో చేరారు. డాలర్ దివాకర్ రెడ్డి ని కూటమి నాయకులు అభిమానులు యువత గజ పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలాల టిడిపి అధ్యక్షులు ఏ. ఈశ్వర్ రెడ్డి, ఎం తిరుమలరెడ్డి, నాగరాజు నాయుడు, మురళి, వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్ గౌస్ బాషా, శివ కోటిరెడ్డి, వి రమేష్, టి మురళీధర్ రెడ్డి , నాయకులు పాల్గొన్నారు.





# కూటమి అభ్యర్థులకే బ్రాహ్మణల మద్దతు: అజయ్ కుమార్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ ...** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చే బాధింపబడ్డ బ్రాహ్మణులందరం కలిసి కూటమి అభ్యర్థులకే మద్దతుగా నిలవాలని నిర్ణయించుకున్నామని బ్రాహ్మణ సంఘాల నాయకుడు కొత్తపల్లి అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బ్రాహ్మణ సంఘం నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వ హాయంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులకు రుణాలు ఇచ్చి వారి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆ బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెజారిటీ బ్రాహ్మణ సంఘాల సభ్యులందరూ ఏకతాటిపై ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలవాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం నేతలు రాంప్రసాద్, వెంకటరామరాజు, దుర్గాప్రసాద్, మురళీ శర్మ, చక్రపాణి, చిత్రపు హనుమంతరావు పాల్గొన్నారు.